నేటి దినపత్రిక
# సూర్య
మంగళవారం
5 డిసెంబరు
2023
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల



# సహాయక చర్యలు సిద్ధం

# ముంచుకొస్తున్న 'మిచౌంగ్'

**తుపానుతో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశాం**

**ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు**

**రంగంలోకి ప్రత్యేక బృందాలు రాక**

**ప్రజలకు అండగా అధికార యంత్రాంగం**

**జిల్లా స్పెషల్ ఆఫీసర్‌గా ప్రద్యుమ్న**

**సీఎం జగన్మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మలికాగర్గ్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: 'మిచౌంగ్' తుపాను వలన ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. తీరప్రాంత ప్రజలను ఇప్పటికే అప్రమత్తం చేయడంతోపాటు ప్రజలను తుపాను పునరావాస శిబిరాలకు తరలించామన్నారు. ఈ తుఫాను ప్రభావిత కోస్తా జిల్లాలలోని 8 మంది కలెక్టర్లతో సోమవారం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సహాయక, పునరావాస చర్యలలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలనీ, మానవతా దృక్పథంతో సంతృప్తికర స్థాయిలో బాధితులకు సహాయం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయాలను పరిశీలించడానికి తుఫాను ప్రభావిత ప్రతి జిల్లాకు ఒక సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారిని స్పెషల్ ఆఫీసర్‌గా నియమిస్తున్నట్లు చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కలెక్టర్ తోపాటు ఎస్.పి. మలికా గర్గ్, జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, ఏ.ఎస్.పి. నాగేశ్వరరావు పాల్గొన్నారు. సంబంధిత శాఖల ఉన్నతాధికారులు

మిగతా 3లో

**బాపట్లకు ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు**

**లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు**

**పునరావాస కేంద్రాలలో 800 మందికి ఆశ్రయం**

**మండలాలకు 50 బృందాలు నియామకం**

**అందుబాటులో 350 మంది ఈతగాళ్లు**

**43 తుపాను షెల్టర్లు సిద్ధం: కలెక్టర్ పి.రంజిత్‌భాషా**



బాపట్ల, మేజర్‌న్యూస్: తుపానుతో జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. తుపాను హెచ్చరికతో జిల్లా ఉన్నతాధికారుల సమావేశం సోమవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్లో జరిగింది. బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుపాను తీరానికి 300 కిలోమీటర్ల దూరంలో ఉన్నందున బాపట్ల జిల్లాపై ప్రభావం చూపే అవకాశం ఉందని కలెక్టర్ అన్నారు. అత్యవసరంగా 14 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి 800 మందికి ఆశ్రయం కల్పించామన్నారు. అలాగే 18 మంది గర్భిణీలను వైద్యశాలలకు తరలించామన్నారు. భారీ వర్షాల సూచనతో లోతట్టు ప్రాంతాల నుంచి ప్రజలను యుద్ధ ప్రాతిపదికన తరలించాలని అధికారులను ఆదేశించారు. పనరావాస కేంద్రాలలో తాగునీరు, భోజనం కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 43 తుపాను షెల్టర్లు సిద్ధం చేశామన్నారు. బాపట్ల జిల్లాకు ఎన్‌డిఆర్‌ఎఫ్ (నేషనల్ డిజాస్టర్ రిలీఫ్ ఫోర్స్), ఎస్‌డిఆర్‌ఎఫ్(స్టేట్ డిజాస్టర్ రిలీఫ్ ఫోర్స్)

మిగతా 3లో

# తుపానుతో అప్రమత్తంగా ఉండాలి



పర్చూరు, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుపాను పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. సోమవారం పర్చూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి విస్తృతంగా ఈ సందర్భంగా పలువురు రైతులతో మాట్లాడి పంటల పరిస్థితిని అడిగి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిచౌంగ్ తుపాను మంగళవారం బాపట్ల సమీపంలో తీరందాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్తున్నారని ప్రజలందరూ సురక్షితంగా ఉండాలన్నారు. ఈ తుఫాను గంటకు 110 కి.మీ. వేగంతో గాలులు వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారని ప్రజలందరూ రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను ప్రభావంతో పంటలకు నష్టం వాటిలో ప్రమాదం ఉందన్నారు. రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. తుఫాను ప్రభావంతో బాపట్ల జిల్లా వ్యాప్తంగా శనగ మిరప పత్తి వైట్ బర్లి పంటలు దెబ్బతినే అవకాశం ఉందని, అధికారులు రైతాంగానికి సూచనలు అందించా లన్నారు. అధికారం అప్రమత్తంగా ఉండి అవసరమైన చోట ప్రజలను సురక్షిత ప్రాంతాలు తరలించాలన్నారు. అధిక శాతం నీరు కలుషితమైన అవకాశం ఉందని, త్రాగునీరు శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

**నియోజకవర్గంలో పర్యటన**

నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి విస్తృతంగా పర్యటించారు. యద్దనపూడి మండలం చింతపల్లి పాడులో అయ్యప్ప ఇరుముడి కార్యక్రమంలో

మిగతా 3లో

**రైతన్నలకు ప్రభుత్వం అండగా నిలవాలి**

**తెదేపా బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి**

**నియోజకవర్గంలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటన**



5 లో...

**నిజాంపట్నం ఓడరేవులో పదో నెంబర్ ప్రమాద సూచిక ఎగరవేత**

## అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్



బాపట్ల,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో తుఫాను నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించామన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని లోతట్టు ప్రాంతాల ప్రజలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాంపులకు తరలించాలన్నారు. జిల్లాలో తుఫాను కారణంగా పాఠశాలలు, కళాశాలకు శలవలు ప్రకటించడము జరిగిందన్నారు. తుఫాను ప్రభావంతో గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో తుఫాను వల్ల దెబ్బతిన్న కరెంటు స్తంభాలు మార్చడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశామన్నారు. తుఫాను తీర ప్రాంతంలో ప్రజలకు రక్షిత త్రాగునీరు అందించడానికి చర్యలు తీసుకోవాలని నీటి సరఫరా శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. జిల్లాలో తుఫాను అత్యవసర సమాచారం కోసం కంట్రోల్ రూమ్. 8712655881 ను కలెక్టరేట్ లో ఏర్పాటు చేశామన్నారు.

## బాపట్ల తీర ప్రాంత ప్రజలకు, రైతులకు నరేంద్ర వర్మ భరోసా



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో వెగేశన నరేంద్ర వర్మ ప్రజలకు తూఫాన్ పట్ల అవగాహన కలిగిస్తూ విలువైన సమాచారాన్ని తన సందేశం ద్వారా బాపట్ల తీర ప్రాంత ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు రైతులకు విజ్ఞప్తి చేశారు.డిసెంబర్ 4 నుండి 7 వరకు వాతావరణ శాఖ తుఫాన్ హెచ్చరికలు జారీ చేసినందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ తుఫాన్ మచిలీపట్నం - బాపట్ల మధ్య తీరం దాటె అవకాశం ఉన్నందున ప్రజల ఎవరు కూడా అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు. రైతులందరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి, చెట్ల కింద ఉండవద్దు. మాత్యాకారులు ఎవరు చేపల వేటకు వెళ్లవద్దని,మొబైల్ ఫోన్లుకి ఎప్పటికప్పుడు చార్జింగ్ ఉంచుకొని, తుఫాన్ యొక్క సమాచారం తెలుసుకోండి. తీరా ప్రాంత ప్రజలు అప్రమత్తం గా ఉండండి. అధికారులందరూ కూడా క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలి. అత్యవసర పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలి.

## మిచాంగ్ తుఫాన్ పట్ల ప్రజలు, అధికారులు అప్రమిత్తంగా ఉండాలి



చెరుకుపల్లి,మేజర్‌న్యూస్: లోతట్టు ప్రాంత ప్రజలు మిచౌంగ్ తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని చెరుకుపల్లి తాసిల్దార్ బి వెంకటేశ్వర్లు సూచించారు. బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా ఆదేశాల మేరకు చెరుకుపల్లి తహసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కంట్రోల్ రూమ్ లో షిఫ్టుల వారీగా విఆర్ఓ లను నియమించామన్నారు. తుఫాన్ కారణంగా అత్యవసర సహాయం కోరేవారు 72073 96800 నెంబర్ కు ఫోన్ చేస్తే రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. మూడో తేదీ సాయంత్రం 6 గంటల నుండి నుండి నాలుగో తేదీ ఉదయం ఆరు గంటల వరకు చెరుకుపల్లి విఆర్ఓ అప్పారావు, నాలుగో తేదీ ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటలకు వరకు కావూరు విఆర్ఓ రాజశేఖర్, సాయంత్రం 6 గంటల నుండి 5వ తేదీ ఉదయం 6 గంటల వరకు తూర్పుపాలెం విఆర్ఓ ప్రకాష్ బాబు, ఐదో తేదీ ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రాంబట్లపాలెం వీఆర్వో నరసింహారాజు, ఐదో తేదీ సాయంత్రం 6 గంటల నుండి ఆరవ తేదీ ఉదయం 6 గంటల వరకు వీఆర్వో బాలసుబ్రమణ్యం ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు.

# కలెక్టర్ సమీక్ష

- జిల్లాలో వాయుగుండం ప్రభావం
- అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
- అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ బాషా



బాపట్ల,మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుపాన్ గా మారుతున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా హెచ్చరించారు. అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వాయుగుండం ప్రభావం నేపథ్యంలో అధికా రులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ భాషా సూచిం చారు. ప్రభుత్వం హెచ్చరికలతో జిల్లా అధికారులు, తహసి ల్దార్లతో ఆయన అత్యవసరంగా టెలి కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. అధికారులను అప్రమత్తం చేస్తూ వారికి పలు సూచన లు చేశా రు. ఎండిఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉండేలా జిల్లా రెవెన్యూ అధికారి, ఆర్డీవోలు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆర్డీవో, తహసిల్దార్ల కార్యాలయాలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. 24 గంటలపాటు మండల కేంద్రాల్లో బృందాలు ఉండేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తుపాను సంరక్షణ కేంద్రాలను పరిశీలించి సిద్ధం చేయాలన్నారు. నిత్యవసర సరుకులు సిద్ధం చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారులు, తహసిల్దార్లకు చెప్పారు. జనరేటర్లు, చెట్లు తొలగించే యంత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. రహదా రులు దెబ్బతినే అవకాశం ఉన్నందున తక్షణమే మరమ్మత్తులు చేయడానికి ప్రణాళికతో ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. విద్యుత్ తీగల తెగితే తక్షణమే పునరుద్ధరించే వ్యవస్థను సిద్ధం చేసు కోవాలన్నారు. మురికి నీటి, సాగునీటి కాలువలు సామర్థ్యాన్ని అంచనాలు వేసుకుని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో అధికారులు పర్యటించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు నాలుగు రోజులపాటు ఆయా మండలాలలోనే అందుబాటులో ఉండా లన్నారు. కోత దశకు వచ్చిన పంటలు తక్షణమే సంరక్షిం చుకునేలా రైతులకు సమాచారాన్ని చేరవేయాలన్నారు.సమావేశంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ శ్రీధర్, రెవిన్యూ అధికారి పి వెంకటరమణ, ఆర్డీవోలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులందరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండండి: ఎం రవీంద్ర



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలంలోని మిచాంగ్ తూఫాన్ హెచ్చరికల నేపథ్యంలో అడవి పంచాయతీలోని మత్స్యకార గ్రామమును మత్స్యశాఖ అధికారులు సందర్శించి మత్స్యకారులు ఎవరూ కూడా సముద్రములో వేటకు వెళ్లరా దని మరియు పడవ లను, వలలను సురక్షిత ప్రాంతాలలో భద్రపరచుకోవాలని , ఆక్వా రైతులు ఎలాంటి పట్టుబడి చేపట్టవద్దని, చెరువు కట్టలను కోతకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకొని డీజిల్ జనరేటర్ అం దుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.అలాగే నిత్యావసర వస్తువులను అందుబాటులో ఉంచుకొని మత్స్యకారులు అందరూ సురక్షిత ప్రాంతాలలో ఉండాలని బాపట్ల మత్స్యశాఖ అధికారి యం.రవీంద్ర మరియు గ్రామ మత్స్య సహాయకులు జి.మరియదాసు , అంకిరెడ్డి తెలిపారు.

## తహశీల్దార్ కార్యాలయంలో సమీక్షా సమావేశం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా మండల పరిధిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై మండల ప్రత్యేక అధికారి డాక్టర్ హనుమంతరావు సోమవారం స్థానిక మండల రెవిన్యూ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం,బుధవారాలలో జిల్లా సమీపంలో వాయుగుండం తీరం దాటే పరిస్థితులు ఉన్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై హనుమంతరావు అధికారులకు పలు సూచనలు చేశారు.లోతట్టు ప్రాంత ప్రజలను,పూరి గుడిసెలు,మట్టి గోడలు ఉన్న గృహాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆయన తెలిపారు.లంక గ్రామాలలో పరిసర ప్రాంతాలలో లోతట్టు లోనున్న విద్యుత్తు మోటార్లను సురక్షిత ప్రాంతాలలో భద్రపరచుకోవాలన్నారు.ఈ సమావేశంలో తహసిల్దారు డి వెంకటేశ్వరరావు,ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖర్,భట్టిప్రోలు ఎస్సై అంబటి చంద్రశేఖర్,ఇరిగేషన్ ఏఈ రవిబాబు,వ్యవసాయ శాఖ ఏవో జి మీరయ్య,ఈవోపీఆర్డీ టీ ఉషారాణి,పశువైద్య శాఖ,ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు,తదితర అధికారులు పాల్గొన్నారు.

## 'తుఫాన్ ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలి'



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తుఫాన్ వలన ముప్పుకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి ప్రజలను సురక్ష ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని బాపట్ల జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ తమ్మాజీరావు అన్నారు. సోమవారం చెరుకుపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మిచాంగ్ తుఫాన్ గురించి మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి నష్టం ప్రజలకు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. అవసరమైతే పునరావస కేంద్రాలు ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంత ప్రజలను అక్కడికి తరలించి వారికి కావాల్సిన సదుపాయాలను చూడాలని ఆయన అన్నారు. మండలంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే పంట నష్టం కలగకుండా రైతులకు తగు సూచనలు ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వర్షాల వల్ల రోగాలు ప్రబలకుండా ఆరోగ్యశాఖ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి అని వారికి తెలిపారు. గ్రామ వీధులలో వర్షపు నీరు, మురుగునీరు నిలువ ఉండకుండా పంచాయతీ రాజ్ అధికారులు చూడాలని ఆయన తెలిపారు. విద్యుత్ అవంత్రాలు లేకుండా ముందస్తు చర్యలలో భాగంగా ట్రాన్స్ఫార్మలు ముందు తెప్పించుకోవాలని విద్యుత్ శాఖకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ బి వెంకటేశ్వరరావు, డి ఎల్ పి ఓ తాత శంకర్రావు, ఎస్సై సురేష్, మండల వ్యవసాయ శాఖ అధికారి టి బాలాజీ గంగాధర్, ఎంఈఓ లు తదితరుల శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలలో ప్రజలకు మంచి సౌకర్యాలు



రేపల్లె, మేజర్‌న్యూస్: తుఫాను ప్రభావం అధికంగా ఉన్నందున వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ మల్లికార్జునరావు సూచించారు. తీర ప్రాంత గ్రామాల్లో పునరావస కేంద్రాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. డిసెంబర్ 5వ తేదీ వరకు అత్యధిక వర్ష పాతం నమోదయ్యే అవకాశం ఉండటం, 50 నుంచి 75 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించి క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేసి ప్రతి క్షణం ఎంతో బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. ప్రజలందరూ తుఫాన్ తీవ్రత పట్ల అవగాహన కలిగియుండి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని, ముఖ్యంగా డిసెంబర్ 4, 5 తేదీల్లో పిల్లలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల తల్లులు, వయో వృద్దులు ఇల్లు విడిచి బయటకు రావద్దన్నారు. రెవెన్యూ శాఖ అధికారులు సిబ్బంది గ్రామ సచివాలయం వద్ద అందరికీ అందుబాటులో ఉండాలన్నారు. అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి సహాయక చర్యలు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ సారధి,మండల వ్యవసాయశాఖ అధికారి వాగోలు బుష్, తదితరులు పాల్గొన్నారు.

## అజాతశత్రువు కొణిజేటి రోశయ్య



భట్టిప్రోలు,మేజర్ న్యూస్:సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్,దివంగత కొణిజేటి రోశయ్య అజాతశత్రువుగా పేరు పొందాలని ఆర్యవైశ్య నాయకులు తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. సోమవారం రోశయ్య రెండవ కార్యాలయంలో రోసియ్య చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ రాజకీయాలలో ప్రవేశించిన రోశయ్య ఎమ్మెల్సీగా ఆయన ప్రస్తావనం ప్రారంభించి అంచలంచలుగా ఎదిగి,ఎమ్మెల్యేగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా,రాష్ట్ర గవర్నర్ గా అనేక పదవులు చేసి ఆ పదవులకు వన్నెతెచ్చారన్నారు. ఏడుగురు ముఖ్యమంత్రుల వద్ద ఆర్థిక మంత్రిగా పలుమార్లు బడ్జెట్ను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కుక్కల వెంక టేశ్వరరావు,ఆలపాటి ఉపేంద్ర, తూను గుంట్ల రామకృష్ణ, కూరాళ్ళ రవికుమార్, బాపారావు,మద్దుల మహా వెంకటేశ్వం రావు, ముద్దుల యజ్ఞ నారాయణ, ఎర్రంశెట్టి వేణు,యార్లగడ్డ పాండురంగా రావు, పునుగుపాటి పున్నారావు,ఆదిన బసవపున్నయ్య, కళాధర్, ఎర్రంశెట్టి శివశంకర్,తదితరులు పాల్గొన్నారు.





# సహాయక చర్యలు సిద్ధం

**మొదటి పేజీ తరువాయి**

కూడా హాజరయ్యారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వివిధశాఖలు తీసుకోవాల్సిన చర్యలు, సమన్వయంపై దిశా నిర్దేశం చేశారు. ఈ వివరాలను అనంతరం కలెక్టర్ మీడియాకు వివరించారు. తుఫాను తీవ్రతపై మూడు రోజుల నుంచి తీరప్రాంత గ్రామాలను అప్రమత్తం చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా నుంచి మత్స్యకారులెవరూ సముద్రంలోకి చేపల వేటకు వెళ్లకుండా ముందుగానే వారికి అవగాహన కల్పించామన్నారు. ఫలితంగా పడవలు, ఇతర సామగ్రి ఒడ్డుకు చేర్చి భద్రం చేసుకున్నట్లు చెప్పారు. ఎక్కడా నీళ్లు నిలవకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టామని, పునరావాస కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. కొత్తపట్నం, శింగరాయకొండ, టంగుటూరు, ఒంగోలు, నాగులుప్పలపాడు మండలాలలోని తీరప్రాంత పూరిళ్లు, ఇతర ప్రమాదకర స్థితిలో ఉన్న పురాతన ఇళ్లలో ఉంటున్న వారిని తుఫాను పునరావాస శిబిరాలకు తరలిస్తున్నట్లు చెప్పారు. మొత్తం 18 వేల మందిపై ఈ తుఫాను ప్రభావం చూపుతుందని అంచనా వేశామన్నారు. వీరి కోసం 47 పునరావాస శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు.

**ప్రతి శిబిరానికి ఒక స్పెషల్ ఆఫీసర్**

పునరావాస శిబిరాలలో ఉంటున్న వారికి నాణ్యమైన ఆహారం, తాగునీరు, ఇతర వసతులు కల్పిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. అవసరమైన మందులను కూడా అందుబాటులో ఉంచామన్నారు. తుఫాను సంబంధిత ఖర్చుల కోసం టి.ఆర్-27 కింద రాష్ట్ర ప్రభుత్వం మన జిల్లాకు కోటి రూపాయలు కేటాయించగా, శిబిరాలలో భోజనాలకు, ఇతర వస్తువుల కొనుగోలు కోసం తహశీల్దార్లకు తక్షణమే రూ.18లక్షలు నిధులు విడుదల చేశామన్నారు. ప్రతి పునరావాస శిబిరానికి డిప్యూటీ తహశీల్దార్, ఈ.ఓ.పి.ఆర్.డి. వంటి అధికారులను ఇన్ ఛార్జీలుగా నియమించామన్నారు. పరిస్థితి కుదుటపడి ఈ శిబిరాల నుంచి బాధితులు ఇళ్లకు వెళ్తున్నప్పుడు ఒక్కో కుటుంబానికి రూ.2500 ల చొప్పున ఆర్థిక సహాయం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. నీళ్లు నిలిచి ఇళ్లలో నుంచి రెండు రోజుల పాటు బయటకు రాలేని పరిస్థితి ఉంటే ఆయా ప్రాంతాలలోని ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం, ఒక కేజీ చొప్పున కందిపప్పు, ఉల్లిపాయలు, బంగళాదుంపలతో పాటు ఒక కేజీ వంట నూనె సరఫరా చేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ దిశగా తీర ప్రాంతంలోని రేషన్ డీలర్ల షాపులకు సరుకులు పంపిణీ చేశామన్నారు.

**రంగంలోకి ప్రత్యేక బృందాలు**

వర్షాలు మరియు గాలుల వల్ల చెట్లు కూలితే వెంటనే వాటిని క్లియర్ చేసేలా పోలీసు, ఆర్ అండ్ బి, అగ్నిమాపక శాఖల సిబ్బందితో ప్రత్యేక బృందాలను నియమించి పోలీస్ స్టేషన్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. విద్యుత్ సరఫరాలో ఆటంకాలు లేకుండా, అదేవిధంగా ప్రమాదాలు చోటుచేసుకోకుండా అప్పటికప్పుడే స్పందించేలా సి.పి.డి.సి.ఎల్. తరఫున 500 మంది సిబ్బందిని రంగంలోకి దించామన్నారు.

**జిల్లా స్పెషల్ ఆఫీసర్గా ప్రద్యుమ్న**

తీర ప్రాంత మండలాలలో పరిస్థితిని నిశితంగా గమనించడానికి మండల మరియు నియోజక వర్గ స్థాయిలో స్పెషల్ ఆఫీసర్లుగా సీనియర్ అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ తోపాటు ఎస్.పి. కార్యాలయంలోనూ ప్రత్యేకంగా కంట్రోల్ రూములను ఏర్పాటు చేశామన్నారు. మండల స్థాయి నుంచి ప్రతి రెండు గంటలకు ఒకసారి వివరాలను తెప్పించుకుంటున్నట్లు చెప్పారు. జిల్లాలోని పరిస్థితిని తెలియజేస్తున్నామన్నారు.

**ప్రజలకు అండగా యంత్రాంగం**

తుఫాను సమయంలో అవసరమైన సహాయక చర్యలు చేపట్టేలా ఇతర శాఖలతో పోలీసు శాఖ కూడా సమన్వయంతో పనిచేస్తున్నట్లు జిల్లా ఎస్.పి. తెలిపారు. ఇప్పటికే జిల్లాకు చేరిన రెండు ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలతో కలిసి జిల్లా పోలీసు స్వాట్ కూడా ఒంగోలు, శింగరాయకొండలలో సిద్ధంగా ఉందన్నారు. తుఫాను సమయంలో సముద్ర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పిక్నిక్ కోసమంటూ సముద్ర తీరానికి వెళ్లరాదని స్పష్టం చేశారు. ఏ అవసరం, ఆపద ఎదురైనా 100 లేదా 1077 కు ఫోన్ చేయాలని ఆమె సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో డి.పి.ఓ. నారాయణ రెడ్డి, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. మర్దన్ అలీ, సి.పి.డి.సి.ఎల్. ఎస్.ఈ. సత్యనారాయణ, జడ్పీ సి.ఈ.ఓ. జాలిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఉద్యానవన అధికారి గోపీచంద్, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బేబీరాణి, ఇరిగేషన్ ఎస్.ఈ. లక్ష్మారెడ్డి, పంచాయతీరాజ్ ఎస్.ఈ. కొండయ్య, డి.ఎం. హెచ్.ఓ. రాజ్యలక్ష్మి, డి.ఐ.ఓ. పద్మజ, జిల్లా మలేరియా అధికారి జ్ఞానశ్రీ, జిల్లా టి.బి. కుష్టునివారణ అధికారి సురేష్ కుమార్, డి.టి.సి. ఆర్.సుశీల, సి.పి.ఓ. వెంకటేశ్వర్లు, డిప్యూటీ డి.ఈ.ఓ. అనితా రోజ్ రాణి, చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకు బి.ఉదయ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ముంచుకొస్తున్న 'మిచౌంగ్'



**మొదటి పేజీ తరువాయి** బృందాలు రాగా నిజాంపట్నం, వేటపాలెం, రేపల్లెలో సిద్ధంగా ఉంచామన్నారు. 350 మంది ఈతగాళ్లు, 206 మెకనైజ్డ్ బోట్లను అందుబాటులో ఉంచామన్నారు. విపత్తును ఎదుర్కొని మండల స్థాయిలో తక్షణమే పునరుద్ధరణ కార్యక్రమాల నిర్వహణకు 50 బృందాలను నియమించామని తెలిపారు. తీర ప్రాంతాలైన చిన్నగంజాం, వేటపాలెం, చీరాల, బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం, రేపల్లె, నిజాంపట్నం, మండలలోని అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రహదారులపై చెట్లు కూలితే తక్షణమే తొలగించడానికి కటింగ్ యంత్రాలు, జెసిబిలు, విద్యుత్ స్తంభాల పునరుద్ధరణకు బృందాలు చర్యలు తీసుకోవాలన్నారు. రవాణాశాఖ, ఆర్అండ్బి, ట్రాన్స్కో, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, పంచాయతీరాజ్, ఎంపీడీవోలు బృందంలో ఉంటారని చెప్పారు. పునరావాస కేంద్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆ కేంద్రాలలో పారిశుద్ధ్యం, వైద్యం కొరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

భారీ వర్షాలు కురిస్తే ఆహార పంటలకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 85,902 హెక్టార్లలో ధాన్యం సాగవుతుందన్నారు. ఏడు వేల హెక్టార్లలో ధాన్యం పంట కోశారని, 1,250 హెక్టార్లలో ధాన్యం కోసి కుప్పలుగా వేశారని, మరో 700 హెక్టార్లలో ధాన్యం పంట కోతకు సిద్ధంగా ఉందన్నారు. మిగిలిన 78 వేల హెక్టార్లలో ధాన్యం పంట 25 రోజులకు కోతదశకు చేరుతుందన్నారు. పొలాలలో నీరు నిల్వ లేకుండా దిగువ ప్రాంతాలకు తరలించేలా అధికారులు తీసుకోవాలన్నారు. 8,820 హెక్టార్లలో మిర్చి పంట, ఎనిమిది వేల హెక్టార్లలో శనగలు, అయిదు వేల హెక్టార్లలో పొగాకు పంట, 1,415 హెక్టార్లలో అరటి పంట ఉందన్నారు. ఆయా పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

తుపాను హెచ్చరికతో 258 గ్రామాలలో పోలీస్ బృందాలను నియమించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కలెక్టర్ కు తెలిపారు. ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలతో కలిసి పనిచేసేలా ప్రణాళికలు రూపొందించుకున్నామని వివరించారు. రిస్క్యూ బృందాలను మరింత అప్రమత్తం చేశామన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, అదనపు ఎస్పీ పి మహేష్, డి.ఆర్.ఓ. పి వెంకటరమణ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తుపానుతో అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి** పాల్గొని పూజా కార్యక్రమంలో నిర్వహించారు. పర్చూరు, గోరంట్ల వారి పాలెం గ్రామాలలో ఇటీవల మరణించిన, అనారోగ్యం తో బాధపడుతున్న పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలకు బాసటగా నిలిచారు.చింతపల్లి పాడు మహేష్ నివాసంలో అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. పర్చూరు నెప్రూకాలనీకి సయ్యద్ సుభాని మరణించగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం కల్పించారు. పర్చూరుకు చెందిన నరాలశెట్టి కృష్ణ సతీమణి దుర్గమ్మకు హాజరై ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. పర్చూరు అంబేద్కర్ కాలనీ చెందిన ఆర్టీసీ డ్రైవర్ దేవరపల్లి నల్లయ్య పార్దేవదేహానికి నివాళులర్పించారు. గోరంట్లవారిపాలెం గ్రామానికి చెందిన తొలి గ్రామ సర్పంచ్ సురాభత్తిని రామయ్య ను పరామర్శించారు. గోరంట్లవారిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సింగు శ్రీనివాసరావును పరామర్శించారు.

# మిచోంగ్ తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తం ఉండాలి

కనిగిరి, మేజర్న్యూస్:మిచోంగ్ తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తం ఉండాలని మునిసిపల్ కమీషనర్ డి.వి. ఎస్.నారాయణరావు అన్నారు.సోమవారం పురపాలకసంఘం కార్యాలయంలో మునిసిపల్, సచివాలయ సిబ్బందికి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ తుఫాన్ కు సంబంధించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు.మురుగు నీటి ప్రవాహనికి ఆటంకం లేకుండా చూడాలని శానిటరీ సెక్రటరీలకు సూచించారు.విధ్యుత్ సరఫరా అంతరాయమైనప్పటికి మంచినీరు సరఫరాకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు ఏర్పాటు చేసుకోవాలని,గోతులు, రోడ్డు డ్యామేజి విషయంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఆడుదా ఆంధ్ర కార్యక్రమంకు సంబంధించి వాలంటీర్ల ద్వారా రేపు సాయంత్రం లోగా రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ నెల 10వ తేదీన ప్రారంభమగు



కులగనణకు సంబంధించి వర్క్ షాప్ నిర్వహించి తీసుకొనవలసిన జాగ్రత్తలు ప్రణాళికా సచివాలయం నందలి అందరూ ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల వారికి అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు ముందస్తు సమాచారం అందచేసి సర్వే 100 శాతం పూర్తి చేయాలన్నారు. ప్రజలందరూ సంబంధిత వాలంటీర్ల తెలియచేసిన తేదీల యందు ఇంటివద్ద ఉండి కులగననకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.ఈ కోటేశ్వరరావు,ఇంచార్జ్ మేనేజర్ ప్రదీప్ కుమార్, పూర్ణిమ, చెన్నకేశవ,మెప్మా టీఏంసి రఘు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్సుడ్ సైకలాజికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షునిగా సైకాలజిస్ట్ డా. రాజేశ్వరరావు

ఒంగోలు, మేజర్న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆదివారం జరిగిన అడ్వాన్సుడ్ సైకలాజికల్ అసోసియేషన్ (ఏపీఏ ఇండియా) రాష్ట్ర, జాతీయ కార్యవర్గ ఎన్నికలో పాతపట్నానికి చెందిన ప్రముఖ మానసిక శాస్త్ర నిపుణుడు, క్విస్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.రాజేశ్వరరావు జాతీయ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ బి.కృష్ణ భరత్ అధ్యక్షతన ఈ ఎన్నిక జరిగింది. అనంతరం నూతన



జాతీయ, రాష్ట్ర కార్యవర్గాలు నేటి విద్యార్థులలో ఉత్పన్నమవుతున్న అనేక మానసిక రుగ్మతల ప్రభావం వ్యక్తులు,వ్యవస్థలపై ఎలా ఉంటుందన్న అంశంపై చర్చించారు. విద్యార్థుల్లో ఒత్తిడి, ఆందోళన, అడిక్షన్, ఆత్మహత్యా ఆలోచనలు వాటి నివారణలో సైకాలజిస్టల పాత్ర పై చర్చ సాగింది. అనంతరం సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ బి.కృష్ణ భరత్ మాట్లాడుతూ ఏపిఏ ఇండియా ఇప్పటికే అనేక విశ్వ విద్యాలయాలు, ఇంజనీరింగ్ కళాశాలలతో ఒప్పందం చేసుకొని విద్యార్థులకు ఉచితంగా మానసిక సేవలు అందిస్తోందన్నారు. డాక్టర్ జి.రాజేశ్వరరావు గత ఇరవై సంవత్సరాల నుంచి తన ఉపన్యాసాలు, రచనల ద్వారా వేలాది మంది విద్యార్థులను ఉత్తేజపరుస్తూ, వారిని సన్మార్గాల వైపు నడిపిస్తున్నారన్నారు.విద్యా రంగంలో ఆకస్మికంగా వచ్చిన మార్పులకు అనుగుణంగా బోధనా, అభ్యాసన పద్ధతులపై అన్ని వర్గాల విద్యార్థులకు ఉపాధ్యాయులకు డాక్టర్ జి. రాజేశ్వరరావు ఇస్తున్న శిక్షణ వెలకట్టలేని సేవ అని అభివర్ణించారు. యోగారంగంలో, విద్యా రంగంలో,మానసిక శాస్త్రంలో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో అనేక అవార్డులు అందుకొన్న రాజేశ్వరరావు గొప్ప వ్యక్తిని అన్నారు కాగా ఏపీఏ ఇండియా జాతీయ అధ్యక్షుడిగా డాక్టర్ జి. రాజేశ్వరరావు ఎంపిక పట్ల క్విస్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ నిడమునూరి సూర్య కళ్యాణ చక్రవర్తి, వైస్ చైర్మన్ డాక్టర్ గాయత్రి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి హనుమంతరావు అభినందనలు తెలియజేశారు.

## పోయినవి

దోర్నాల గ్రామంలో నివాసం ఉంటున్న దూదేకుల రసూల్ తండ్రి అల్లి సాహెబ్ నకు చెందిన సిరాస్తి రిజిస్టర్ డాక్యుమెంట్లు 04/12/2023 పోయినవి జిరాక్స్ కాఫీలు తీయించుకొనేందుకు ఆటోలో వస్తుండగా దోర్నాల గ్రామంలో ఇందిరానగర్ వద్దకు రాగా ప్లాస్టిక్ కవర్ మార్గమధ్యంలో జారిపోయినది అందులో రిజిష్టర్ డాక్యుమెంటు ఉన్నవి డాక్యుమెంట్ నెం.6561/2020 ఎవరికైనా దొరికిన యెడల తమకు అందజేయగలరని మనవి

**దూదేకుల రసూల్**

**సెల్ నెంబర్: 9441267866**

# నిర్మానుష్యంగా సూర్యలంక తీరం

◆ తుఫానుగా మారిన మిచౌంగ్
◆ బాపట్ల వద్ద తీరం దాటే అవకాశం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో తుఫాను ప్రభావం అత్యధికంగా కనిపిస్తోంది. ఈ జిల్లాలోనే తీరం దాటవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. తుఫాను ప్రభావంతో సూర్యలంక సముద్ర తీరం నిర్మానుష్యంగా మారింది. తీవ్ర తుఫాను నేపథ్యంలో బాపట్ల సూర్యలంక సముద్ర తీరం నిర్మానుష్యంగా మారింది. కార్తీక మాసం కావడంతో ఈ సోమవారం అత్యధికంగా భక్తులు వస్తారని భావించారు. అయితే తుఫాను నేపథ్యంలో ఆది సోమవారాల్లో సూర్యలంక సముద్రతీర%శీ% మొత్తం ప్రశాంతంగా కనిపించింది. సముద్రంలో అలల తాకిడి ఉధృతంగా ఉంది. తీవ్ర తుఫానుగా మారిన మిచాంగ్.. బాపట్లకు 100 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని అధికారులు చెప్తున్నారు. నెల్లూరు మచిలీపట్నం మధ్య మంగళవారం నాటికి ఉగ్రరూపం దాల్చి, బాపట్ల జిల్లాప్రాంతంలో తీరాన్నితాకుతుందని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. అన్ని ప్రభుత్వశాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులను అయినా ఎదుర్కొనే విధంగా సిద్ధమవ్వాలని





కలెక్టర్ లతో సీఎం. జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా సూచన చేశారు. పిట్టలవానిపాలెం, నిజాంపట్నం, కర్లపాలెం, బాపట్ల, చీరాల, రేపల్లె, నగరం ,భట్టిప్రోలు తదితర మండలాల తహసిల్దార్లు, శాఖల అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. గంగపుత్రులు ఎవరు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా చర్యలు చేపట్టారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టారు. తుఫాను షెల్టర్ల పనితీరును అధికారులు పరిశీలిస్తూ అక్కడ అవసరమైన చర్యలను చేపట్టారు.

ఇప్పటికే వివిధ విభాగాల ఉద్యోగులు,ఎన్ డిఆర్ఎఫ్ సిబ్బంది సూర్యలంక సముద్ర తీరం వద్ద పెద్ద ఎత్తున చర్యలు చేపట్టారు. మిచౌంగ్ తుఫాన్ ముం దస్తు సహాయక చర్యలలో భాగంగా సూర్యలంకలోని సముద్ర తీరాన్ని మరియు పునరావాస కేంద్రమును పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ,బాపట్ల, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి, బాపట్ల ఆర్డీఓ , బాపట్ల డిఎస్పి వెంకటేశులు, బాపట్ల తాసిల్దార్ సుధారాణి, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## 9న జాతీయ లోక్ అదాలత్



బాపట్ల, మేజర్‌న్యూస్: జాతీయ లోక్ అదాలత్ ని పురస్కరించుకొని ఈ నెల 9వ తేదీన బాపట్ల జిల్లా కోర్టు ఆవరణ లో జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని బాపట్ల మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మరియు 6వ అదనపు జిల్లా కోర్టు జడ్జి కె. పి. బాలాజీ తెలిపారు. స్థానిక బాపట్ల జిల్లా కోర్టు ఆవరణలో సోమవారం జాతీయ లోక్ అదాలత్ పై నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి. వాణీ, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం. పవన్ కుమార్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. రుక్మిణీ,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమా లీలా కృష్ణ పాల్గొన్నారు. బాపట్ల మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మరియు 6వ అను జిల్లా కోర్టు జడ్జి కె. పి. బాలాజీ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ రెండవ శనివారం జరిగే జాతీయ లోక్ అదాలత్ లో కక్షిదారులు అన్నిరకాల కాంపౌండ్ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, రెవిన్యూ కేసుల నుండి సత్వర పరిష్కారం పొందవచ్చని తెలిపారు. కక్షిదారులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జయప్రదం చేయాలని కోరారు. న్యాయవాదులు, పోలీసు అధికారులు, రెవిన్యూ అధికారులు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంపురస్కరించుకొని పిట్టలవానిపాలెం మండల లోని అల్లూరు గ్రామంలో బుడే సాహెబ్ మెమోరియల్ సొసైటీ అల్లూరు ఆధ్వర్యంలో ఆదివారంహెల్త్ కేర్ మెడిక ల్స్ నందు వికలాంగులకు అనాధలకు నిరుపేద వృద్ధులకు ఉచిత అన్నదానం చేసి దుప్పట్లు పంపిణీ బుడే సాహెబ్ మెమోరియల్ సొసైటీ ఫౌండర్ చైర్మన్ షేక్ ఫజుల్ రహమాన్ మాట్లాడుతూ మా తండ్రి బుడే సాహెబ్‌మాకు నేర్పిన చూపించిన మార్గంలోనే పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుపేదలకు వికలాంగులకు వృద్ధులకు ప్రతి సంవత్సరం అన్నదానం నిర్వహిస్తూ దుప్పట్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఆ దేవుడు మాకు ఇచ్చిన దానిలోనే కొంత భాగాన్ని ప్రజలకు వివిధ సేవా రూపాల్లో అందిస్తున్నామని అన్నారు. ఇలా ప్రజలకు సేవ చేసుకో వడం ఆ దేవుడు మా తండ్రిబుడే సాహెబ్‌ఇచ్చిన మరో జన్మ సుకృతమని కొనియాడారు. ఈ సేవ కార్యక్ర మంలో సుమారు 250 మంది పైగానే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి వైద్యులు శ్రీనివాసరావు,ఎంపీపీ షేక్ బాజీ, అలకాపురం గ్రామ సర్పంచ్ మంతెన గంగ రాజు, అల్లూరు లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చైర్మన్ శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 395 రోజులుగా అన్న క్యాంటీన్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 395వ రోజు దాదాపు 300 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది.

## ప్రజలకు భద్రత లేని ఎ. పి. భూ హక్కుల చట్టం (27/2023) రద్దు చేయాలి

### ఈ నెల 8వ తేదీ వరకు న్యాయవాదులందరం కోర్టు విధుల బహిష్కరణ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ఎ. పి. భూ హక్కుల చట్టం (27/2023)ను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 8వ తేదీ వరకు న్యాయవాదులందరం కోర్టు విధులను బహిష్కరిస్తున్నామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమా లీలాకృష్ణ సోమవారం తెలిపారు. బాపట్ల అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఏపి ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన చట్టం ప్రకారం స్థిరాస్తి హక్కుల కోసం పేద ప్రజలు రెవిన్యూ ట్రిబ్యునల్ ను ఆశ్రయించవలసి వస్తోందని, వారికి ఆయా ట్రిబ్యునల్స్ ఏ మీరకు న్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మండల స్థాయిలో టైటిలింగ్ అధికారి నమోదు చేసిన భూహక్కులపై జిల్లా స్థాయి రెవిన్యూ ట్రిబ్యునల్ లో అప్పీల్ చేయాల్సి వస్తోందన్నారు. అదేవిధంగా రెండు సంవత్సరాలలోగా ఈ వివాదాలపై అభ్యంతరం తెలపాలన్నారు. దీనివలన నిరక్షరాస్యులు ఎక్కువగా ఉండే గ్రామీణ ప్రాంత ప్రజలు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ ఇతర రాష్ట్రాలలో కూడా ఈ చట్టం అమలులోకి లేదన్నారు. ప్రజలలో ఈ చట్టంపై తమవంతు అవగాహన కల్పించి ప్రభుత్వం ఈ చట్టాన్ని ఉపసంహరించుకునేలా అందరం కలిసికట్టుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## మిచేంగ్ తుఫాన్ తీవ్రత పై తీరప్రాంతంలో అప్రమత్తత



బాపట్ల మేజర్ న్యూస్ బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ,ఆర్ డి ఓ గంధం రవీందర్ నిర్దేశం లో తుఫాన్ హెచ్చరికల జాగృతి కార్యక్రమం పై బాపట్ల జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ నారాయణ భట్టు విస్తృత ప్రచారం జరిపారు. మొబైల్ వాహనము ద్వారా మైక్ హెచ్చరికలను తీరగ్రామాలలో ప్రజలను అప్రమత్తం చేసి ముందు జాగ్రత్త చర్యలు ప్రచారం చేయటం జరిగింది.తీర గ్రామాలైన , రామ్ నగరం, ఆదర్శ నగర్, కనకాద్రి నగరం, కొత్తముద్దిబోయన వారి పాలెం, దేవినూతల, పాండు రంగా పురం, విజయలక్ష్మీ పురం, అడవిపల్లెపాలెం, పచ్చమొగిలి,కొత్తవాడరేవు, చీరాల ఓడరేవు, జబ్బర్ కాలనీ,వేటపాలెం, దాళవాయిపేట,జాంధ్రపేట, , చీరాల, ఈపూరి పాలెం, వెదుళ్ళపల్లి, గ్రామాలలో ముందుజాగ్రత్త చర్యలు, తుఫాన్ సంసిద్ధత పై సూచనలు ఇవ్వటం జరిగింది. మేనేజింగ్ కమిటీ సభ్యులు యుండి సాదిక్, విపత్తుల కమిటీ సమన్వయకర్త డి వి రమణబాబు, ఆఫీస్ ఇన్ ఛార్జి గోపీ కృష్ణ పాల్గొన్నారు.

## డ్రోన్ పైలట్ శిక్షణకు ఎంపికైన వ్యవసాయ విద్యార్థులు

బాపట్ల,మేజర్‌న్యూస్: వ్యవసాయ విద్యలో భాగంగా రైతుల సంక్షేమ కోసం వ్యవసాయ విద్యార్థులకు డ్రోన్ పైలెట్ శిక్షణ ఇవ్వడానికి ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అధిక ప్రాధాన్యత ఇస్తుందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. వి. శ్రీనివాసరావు అన్నారు. తమ కళాశాలకు చెందిన 5 మంది బి.యస్సీ. మూడవ సంవత్సరం విద్యార్ధినీ విద్యార్థులు ఈ శిక్షణకు ఎంపిక య్యారని, ఈ శిక్షణ గుంటూరులోని లామ్ నందు ఇవ్వబడు తుందని ఆయన వివరించారు. డి.జి.సి.ఏ. ఆథరైజ్డ్ రిమోట్ పైలెట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ద్వారా ఈ శిక్షణ ఈ నెల 5 నుండి 16 వరకు 12 రోజుల పాటు ఇవ్వబడుతుందని తెలిపారు. డ్రోన్ పరికరం ద్వారా పంట చేలలో విత్తనాలు నాటుట, ఎరువు మందులు మరియు పురుగు మందులను చల్లుటలో శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఈ విధానం రైతుల కు కూలీ ఖర్చులను తగ్గించడమే కాక తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణం లో వ్యవసాయ సంబంధిత పనులను సుల భంగా చేయ దానికి మరియు సాంకేతికంగా వ్యవసాయ పురోగతిని సాధించడానికి దోహదపడుతుందని తెలిపారు. పూర్తి మెరిట్ ఆధారంగా ఈ శిక్షణకు వీరిని ఎంపికజేయడం జరిగిందన్నారు. సంస్థాగత అభివృద్ధి ప్రణాళిక (ఐ.డి.పి) లో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ సెన్సార్స్ అండ్ స్మార్ట్ అప్లికేషన్స్ రీసెర్చ్ ఇన్ అగ్రికల్చర్ (అప్సర) కేంద్రం ద్వారా ఈ శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ.డి.పి., ఎన్.ఎ.హెచ్.ఎ.పి. కో ఆర్డినేటర్లు డా. కె. చంద్రశేఖర్, డా. వి. సీతారాంబాబు, డా. బి. రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.



## అమర గాయకుడు ఘంటసాల 101 వ జయంతి సభ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తెలుగు సినీ సంగీత జగత్తులో ఘంటసాల ఒక ధృవతార అని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ పేర్కొన్నారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో జరిగిన ఘంటసాల 101వ ఒకటి జయంతి సభకు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. ఘంటసాల పదివేల పైచిలుకు పాటలు పాడారని 100 చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించారని రావూరి నరసింహ వర్మ తెలియజేశారు. సాహితి భారతి ఉపాధ్యక్షులు మర్రి మల్యాద్రిరావు మాట్లాడుతూ ఘంటసాలవారు విజయనగరం సంగీత కళాశాలలో ఎంతో కష్టపడి సంగీత విద్య అభ్యసించారన్నారు .క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనడం కారణంగా జైలు శిక్ష కూడా అనుభవించిన దేశభక్తులు అని కొనియాడారు. ఎంత గొప్ప స్థాయికి ఎదిగిన తనకు సహాయం చేసిన వారిని చివరి వరకు మరువలేదని అది వారి మహోన్నత మానవత్వానికి తార్కాణమన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ ఘంటసాల దైవభక్తి దేశభక్తి సందేశాత్మక గీతాలతో పాటు విరహ ప్రణయ శృంగార గీతాలు కూడా అద్భుతంగా ఆలాపించి తెలుగు వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ సభలో ఎన్ కృష్ణ,ఎం జాకబ్, పువ్వాడ వెంకటేశ్వర్లు, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, రెంటాల మురళీ రాధాకృష్ణమూర్తి తదితరులు ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

### అమర గాయకుడు ఘంటసాల కీర్తి అజరామరం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: అమర గాయకుడు ఘంటసాల కీర్తి అజరామరమని ప్రముఖ వాస్తు సిద్ధాంతి వంగర చలమయ్య అన్నారు.సోమవారం స్థానిక బౌద్ధ స్థూపం సమీపంలో గల మినీ ట్యాంక్ బండ్ వద్ద ఘంటసాల జయంతి వేడుకలు బందారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. పలువురు ఆయన విగ్రహానికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు . గాయకుడు మొర్ల శ్రీనివాసరావు ఘంటసాల పాటలు,పద్యాలు ఆలపించి మురిపించారు.తెలుగు పండిట్ ముద్దా లీలా మోహన్ రావు ఘంటసాల సాహిత్య సౌరబాలు అభివర్ణించారు.కార్యక్రమంలో రామనాథం రామకృష్ణ, బొలిశెట్టి శ్రీనివాసరావు మాస్టర్,కన్నిపాటి చిదంబరం, కటకం సాంబశివరావు, సిహెచ్ రాజేష్,సిహెచ్ వి ఉమామహేశ్వరరావు,రావూరి సత్యనారాయణమూర్తి,వి సుబ్బారావు,కోన సుబ్బారావు,తిరువీ దుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేని పురుగుమందుల షాపుపై తనిఖీ



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ అనుమతులు లేకుండా పురుగుమందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పై కె ఈశ్వరరావు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని మెట్ట గౌడ పాలెం గ్రామంలో నాగరాజు అనే వ్యక్తి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు, లైసెన్స్ లేకుండా పురుగుమందులు అమ్ముతున్నాడు అని తెలుసుకొని విజిలెన్స్ అధికారులు తనిఖీ చేయగా1,26, 536రూ విలువ కలిగిన పురుగు పురుగు మందులను స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ వ్యవసాయ అధికారి కె రమా కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఎం రామచంద్రయ్య, మండల వ్యవసాయ శాఖ అధికారి టి బాలాజీ గంగాధర్ రెవెన్యూ అధికారులు, విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష.



కొల్లూరు,మేజర్‌న్యూస్: మండల కేంద్రం మైన కొల్లూరు లోని మండల పరిషత్తు హాల్లో సోమవారం మండల పరిషత్ అధ్యక్షురాలు కమ్మెల నాంచారమ్మ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఐ. సత్యనారాయణ రావు, తహసిల్దార్ శ్రీనివాసరావు , వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, కమ్మెల సాంబశివరావు మండల పరిధిలోని ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో చైర్‌పర్సన్ వెంకాయమ్మ



దొనకొండ, మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆదివారం మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని ఇండ్లచెరువు గ్రామంలో సుంకేసుల నవీన్ ఏర్పాటు చేసిన అయ్యప్పపడి పూజకార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం దొనకొండ గ్రామానికి చెందిన షేక్ గాపర్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె వెంట మండల కన్వీనర్ కాకర్ల కృష్ణరెడ్డి, అయిలూరి శ్రీనివాసరెడ్డి, తమ్మనేని సుబ్బారెడ్డి, పత్తికొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ కీ.శే కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు రోశయ్య చిత్రపటానికి శాసనసభ్యులు నాగర్జున రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళి కృష్ణ, ఎంపీపీ అరుణచెంచి రెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# తీర ప్రాంత ప్రజలు అప్రమత్తం: సింగరాయకొండ సీఐ రంగనాథ్

- మత్స్యకారుల సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- పాకలలో ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు





సింగరాయకొండ, మేజర్‌న్యూస్ : మిచౌంగ్ తుఫాన్ ప్రభావం దృష్ట్యా మండలంలోని తీరప్రాంత గ్రామాలైన పాకల, క్రాంతి నగర్, పట్టపు పాలెం, ఊళ్ళ పాలెంలోని బేసిన్ పల్లిపాలెం గ్రామాల్లో మత్స్యకారులకు తుఫాన్ ప్రభావాన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగనాథ్ ఆధ్వర్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండే విధంగా అవగాహన కల్పించారు. పోలీస్ సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో గట్టి బందోబస్తు చర్యలను చేపట్టారు. తుఫాన్ ప్రభావంతో సముద్రం తీవ్ర భీకర రూపం దాల్చి అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతుండటంతో తీర ప్రాంతాల్లో నివసించే మత్స్యకారులకు ఇబ్బందుల్లో కలక్కుండా ఎప్పటికప్పుడు తుఫాన్ హెచ్చరికలను తెలియజేశారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించేవారిని ఎన్‌డిఆర్ ఎఫ్ బృందాలతో పునరావస కేంద్రాలకు తరలించారు. తుఫాన్ ప్రభావంతో మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్ళరాదని, పర్యాటకులు సముద్రతీరా నికి రావద్దని హెచ్చరికలు జారీ చేశారు. తీర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్య వేక్షిస్తూ పోలీస్ సిబ్బందికి పలు సలహా లు, సూచనలు అందించారు. భారీ వర్షాల కురుస్తుండడంతో ప్రజలందరూ ఇంటి నుండి బయటకు రావద్దని తెలియ జేశారు. తుఫాన్ తీరం దాటేవరకు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. తాసిల్దార్ ఉష ఊళ్లపాలెం పం చాయతీ పరిధిలోని మత్స్యకార గ్రామాల్లో మత్స్యకారులకు తుఫాన్ ప్రభావం గురిం చి అవగాహన కల్పించారు. లోత ట్టు ప్రాంతాల్లో ఉండే మత్స్యకా రులను పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు చేపట్టారు. తుఫాన్ ప్రభావం ఎదుర్కొనేం దుకు రెవెన్యూ సిబ్బంది పోలీ సులతో పూర్తి ఏర్పాట్లను చేసినట్లు అని తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు ఆదరణ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఆకుకూరలు, కూరగాయలకు ప్రజలలో ఆదరణ పెరుగుతుందని ఎంప్టీ జె.ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రంలోని ఎండిఓ కార్యాలయం వద్ద సోమవారం ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుభాషిణి ఆదేశాల మేరకు మండల ఎంప్టీ ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఆకుకూరలు, కూరగాయల స్టాల్ ఏర్పాటు చేసి అధికారులు, ప్రజలకు అమ్మారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, వరి, మిర్చి ఇతర పంటలకు అధికారులు, రైతుల్లో ప్రోత్సాహం రోజు రోజుకూ గణనీయంగా పెరుగుతుందని, రైతులు ఆ పద్ధతిలో పండించిన ఉత్పత్తులను తమ కుటుంబాలకు సరిపడా ఉంచుకొని మిగిలిన వాటిని కుటుంబ బంధువులు, మిత్రులకు అమ్ముతున్నారని తెలిపారు. వారానికి ఒకరోజు ప్రతి సోమవారం ఎండిఓ కార్యాలయం వద్ద స్టాల్ ఏర్పాటు చేసి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఆకుకూరలు, కూరగాయలు అమ్మడం జరుగుతుందన్నారు. ఈ రోజున దోసలు 10 కేజీలు, మిర్చి 4 కేజీలు, కాకర మూడు కేజీలు, టమోటా రెండు కేజీలు, బెండ రెండు కేజీలు, గోరుచిక్కుడు మూడు కేజీలు, స్టాల్లో అమ్మటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ టు లు ఎం.కోటయ్య, ఎం.వేణుగోపాల్, డి.యోగేశ్వరమ్మ, ఐసిఆర్ పిలు జి.కోటిరెడ్డి, జ్యోతి, పార్వతి, బి.వాణి పాల్గొన్నారు.

# నష్టపోయిన పొలాలను పరిశీలిస్తున్న అధికారులు



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్:మండలంలోని తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి సి.హెచ్ సత్యానంద్ మాట్లాడుతూ వాతావరణ శాఖ వారి తుఫాను హెచ్చరికల నేప థ్యంలో ఈ క్రింద తెలిపిన జాగ్రత్తలు, సత్వర చర్యల గురుంచి రైతాంగానికి వివరించారు.వరి పంట కంబైన్డ్ హార్వెస్టర్ ఉపయోగించి ,వచ్చిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతములో వర్షమునకు తడవకుండా ఆరబెట్టుకోవడం ,తగినన్ని టార్పలిన్ ,పాలిథిన్ పట్టాలను పూర్తి స్థాయిలో అందుబాటులో పెట్టుకోవడం ,తుఫాను వెలిసిన తరువాత ఆ ధాన్యమును ఆరబెట్టుకునే విధముగా చేయాలన్నారు.వరి పంట కోసి పనలు (%హాష్ట్రముఖజవం%)చేనులో వుండే పరిస్థితులలో తక్షణమే పనలను కట్టలు (%దీబఅనశ్రీవం%) కట్టి గూడు/కుప్పలు (%ఎముజూం%) పోసి పంటను వర్షములు నుండి తడవకుండా చూడటం తడిసిన పనలలో మొలకలు రాకుండ 5% ఉప్పు ద్రావణం పిచికారీ పై ముందస్తుగా దిగువశ్రేణి క్షేత్ర సహాయకులు అవగాహన కల్పించడం చేయవలసినదిగా తెలుపుట మైనది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్ బాజీ, రహదారుల శాఖ డైరెక్టర్ హుస్సేన్, చందోలు గ్రామ ఉపసర్పంచ్ వీరయ్య, చందోలు గ్రామ ఎంపీటీసీ విజయరాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు , గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఉపాధి పథకానికి నిధులు కేంద్రానివే: ఎంపిడివో



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: గ్రామాలలో వలసల నివారణకు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టారని ఆ పథకానికి నిధులు కేంద్రానివే నని యంపిడిఓ హనుమంతరావు అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకం ఏర్పాటు చేసి ప్రతి కుటుంబానికి పని కల్పిస్తుందని ఆ నిధులను కేంద్రమే భరిస్తుందని ఎంపీడీవో హనుమంతరావు అన్నారు. మండలంలోని నూజిల్లపల్లి, శంకరాపురం గ్రామాలలో సర్పంచుల అధ్యక్షత వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సమావేశాలు సోమవారం జరిగాయి. ఈ సమావేశాలలో ఎంపీడీవో హనుమంతరావు మాట్లాడుతూ పేద ప్రజలకు ఉజ్వల పథకం ద్వారా అర్హులైన వారికి గ్యాస్ అందజేస్తున్నారని ఈ అవకాశాన్ని గ్యాస్ కనెక్షన్ లేని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్యాస్ అందించే కంపెనీలకు ఒక రూపాయి కూడా ఇవ్వవలసిన అవసరం లేదని తెలిపారు. వ్యవసాయాధికారి ఎండి ఫరూక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులు తీసుకునే యూరియా బస్తాకు 2000 రూపాయల వరకు సబ్సిడీ ఇస్తుందన్నారు, ఎరువులకు ప్రత్యామ్నాయంగా నానో లిక్విడ్ ఎరువులు అందుబాటులోకి వచ్చాయని వాటిని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మధు శంకర్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఈఓఆర్‌డి శ్రీదేవి, ప్రకృతి వ్యవసాయ శాఖ ఎంపీ జె.ప్రభాకర్, ఎల్ టు ఎం కోటయ్య, వివిధ శాఖల ఏఈలు, విఏఏలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 10వ నెంబరు ప్రమాద సూచిక ఎగరవేత



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి తీవ్ర తుఫాన్ గా మారుతున్న దృష్ట్యా నిజాంపట్నం హార్బర్ లో 10వ నెంబరు ప్రమాద సూచికను ఎగరవేసినట్లు పోర్టు కన్జర్వేటర్ మోకా రామారావు సోమవారం తెలిపారు.మిచౌంగ్ తుఫాన్ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో తీర ప్రాంత ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో మత్స్యకారులు ఎవరు సముద్రంలో వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. మత్స్యకారులందరూ తమ బోట్లను, వలను సురక్షిత ప్రాంతాలలో భద్రపరుచుకోవాలని అయన సూచించారు.

## మృతుల కుటుంబానికి అండగా గ్రేస్ ఫౌండేషన్



వేమూరు,మేజర్‌న్యూస్:ఈరోజు బాపట్ల జిల్లా వేమూరు మండలం బలిజేపల్లి గ్రామంలో కనపర్తి ఏలియా మరణించిన విషయాన్ని ఆ ఊరి గ్రామస్తులు గ్రేస్ ఫౌండేషన్ సభ్యులకి తెలియజేయడం జరిగింది ఆ విషయాన్ని తెలుసుకున్న గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతపల్లి షాలెం రాజు గారు వెంటనే స్పందించి ఆ కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు ఎలిచెర్ల శోభన్ బాబు పులివర్తి మేరీస్ బాబు పచ్చిగల్ల అనిల్ ఎలిచర్ల సురేష్ మరియు ఆ ఊరి గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీనారాయణస్వామి మహాపుష్పయాగం

## నారాయణ స్వామి మూలవిరాటు ప్రత్యేక పుష్పాలంకరణ





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కార్తీకమాసం సందర్భంగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం రాత్రి మహాపుష్పయాగం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా దేవస్థానంలో కార్తీక అఖండ దీపం వెలిగించి అనంతరం వివిధ రకాల పుష్పాలతో ప్రదక్షిణ నిర్వహించి స్వామివార్లకు పూజలుచేసి పంచహారతులు ఇచ్చి అనంతరం శ్రీదేవి భూదేవి శ్రీ మహావిష్ణువు శ్రీనారాయణ స్వామిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఊరేగింపుగా వివిధ రకాల పూలమాలలతో అలంకరణ చేసిన మండపంలో స్వామివార్లను ప్రతిష్టించి అనంతరం దేవస్థానం అర్చకులు యం.సత్యనారాయణశర్మ, యం.ప్రసాదుశర్మల అధ్వర్యంలో



వేదపండితులు అర్చకబృందం మంత్రోఛరణల మధ్య వివిధ రకాల పూజలు నిర్వహించి తదుపరి పూలబుట్టలతో వివిధ రకాల పూలను శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణువు శ్రీనారాయణస్వామికి సమర్పించి అంగరంగ వైభవంగా మహాపుష్పయాగం పుష్పాభిషేకం నిర్వహించారు. అనంతరం కర్పూర హార తులు సమర్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మహా పుష్పయాగం సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పుష్పాభిషేకం తిలకించారు. ఈ సందర్భంగా దేవస్థానం వారు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అల్పాహారం ఏర్పాటుచేశారు. దేవస్థానం కార్యనిర్వ హణాధికారి జి.రమణారెడ్డి, వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినా రాయణ, బోర్డు సభ్యులు, దాతలు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శతాబ్ది గాయకుడు ఘంటసాల

## అద్దంకిలో ఘంటసాల జయంతి వేడుకలు

అద్దంకి, మేజర్ న్యూస్: ప్రముఖ సినీ గాయకుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 101 వ జయంతి వేడుకలు అద్దంకి పట్టణంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఘంటసాల గాన భారతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా మున్సిపల్ కార్యాలయం వద్ద గల ఘంటసాల విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు మోటుపల్లి రామదాసు మాట్లా డుతూ తెలుగు సినీ పాటకు ఒక చరిత్ర సృష్టించిన మహా గాయ కుడిగా వేలపాటలతో పండితుల నుండి పామరులు దాకా నిత్యం ప్రతి నోటా వినిపించిన అమృత స్వరం అని అన్నారు. సాహితీ స్రవంతి అధ్యక్షులు చందలూరి నారాయణరావు మాట్లాడుతూ ఘంటసాల గానంలో ప్రతి అక్షరం, ప్రతిపాట గొప్పతనం సంతరించుకుని సంగీతం, స్వరం, శబ్దం ప్రధానంగా సాగిన ఆయన పాటలు అద్వితీయమన్నారు. శతాబ్ది గాయకుడిగా ఘంటసాల స్వర ప్రవాహం తెలుగువారి హృదయాల్లో జీవనదిగా ప్రవహిస్తూనే ఉంటుందన్నారు. ఆర్ వి రాఘవరావు మాట్లాడుతూ 3వేల పాటలతో వందల రాగాలతో సంగీతాన్ని రుచి చూపి తెలుగు సినీ పాటకు అమృత్వాన్ని ప్రసాదించి చరిత్ర సృష్టించారని అన్నారు. అనంతరం "శతాబ్ది గాయకుడు ఘంటసాల" అనే పుస్తకాన్ని చందలూరి నారాయణరావు కు సంస్థ అధ్యక్షులు మోటుపల్లి రామదాసు అందజేశారు. తెలుగు పాట చరిత్రను పలు సినిమాల్లో పాటలను, గాయకులను, సంగీత దర్శకుల్ని పరిచయం చేస్తూ చల్లా సుబ్బారాయుడు రాసిన ఈ గ్రంథాన్ని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టిస్ట్ బాలు, గోగులమూడి శేషగిరి, బత్తుల అంజయ్య, పాటిబండ్ల శ్రీమన్నారాయణ, షేక్ మస్తాన్, కూరపాటి రామకోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక ఓటరు నమోదుపై సమీక్ష

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మండలంలో శని, ఆదివారాల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియకు సంభందించి సోమవారం కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి పాలపర్తి జాన్‌ఇర్విన్ రెవెన్యూ సిబ్బంది, బియల్‌ఓలతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలో జరిగిన ప్రత్యేక ఓటరు



నమోదు శిబిరంలో కొత్తగా ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు అదేవిధంగా రెండుచోట్ల ఓటునమోదు అయి తొలగింపుకు సవరణలకు వచ్చిన దరఖాస్తుల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ ఓటరు నమోదు ప్రక్రియను బూతుస్థాయి అధికారులు సక్రమంగా వివాదాలకు తావులేకుండా అవకతవకలు జరగకుండా ప్రత్యేకదృష్టి వహించి నిర్వహించాలని అదేవిధంగా మండలంలో ఓటరుకు ఆధార్ అనుసంధానం సంభందించి జిల్లాలో మండలం వెనుకబడి ఉన్నట్లు సిబ్బంది ప్రత్యేకశ్రద్ధతో తమపోలింగ్ కేంద్రాల పరిధిలో ఆధార్ అనుసంధానం వేగవంతంగా పూర్తిచేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. అదేవిధంగా మిచెంగ్ తుఫాను ప్రభావం వల్ల మండలంలో తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉండే విధంగా పర్యవేక్షించాలని రెవెన్యూ సిబ్బంది అందుబాటులో ఉండి తుఫాను ప్రభావంగా పంటనష్టం ఇతర ఇబ్బందులు లేకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ జాన్‌ఇర్విన్, తహాశీల్దార్ షేక్ నాగుల్ మీరా, రెవెన్యూ సిబ్బంది, బియల్‌ఓలు పాల్గొన్నారు.

# కాపుసేవా ట్రస్టు-జనసేనచే అల్పాహారం

చీరాల, మేజర్ న్యూస్: రావూరి వెంకట సుబ్బమ్మ-మీనాక్షమ్మ కాపు సేవా ట్రస్టు మరియు జనసేన పార్టీ ఆధ్వర్యంలో అల్పాహారం విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్థానిక ముంతావారిసెంటర్‌లో సోమవారం ఉదయం భవన నిర్మాణ



కార్మికులకు ట్రస్టు మరియు జనసేన పార్టీ ప్రతినిధులు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా రావూరి బాలాజి మాట్లాడుతూ ముంతావారిసెంటర్‌లో వందల సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు ఇక్కడ నుంచి పనుల నిమిత్తం వెళుతుంటారని గుర్తు చేశారు. వారి ఆకలిని గుర్తించి తమ వంతు సాయంగా అల్పాహారం అందజేయడం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ సేన జనరల్ సెక్రటరీ ఆలా శ్రీధర్, ఆర్‌కె నాయుడు, బూడిదవరం బాసి, పైడి రెడ్డి, కాటం బ్రహ్మయ్య, షేక్ భాష, వంగవెల్లి భాగ్యలక్ష్మి, జి కాళికా, కారంపూడి పద్మిని తదితరులు పాల్గొన్నారు.



# తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పర్చూరు, మేజర్ న్యూస్: మిచౌంగ్ తుఫాన్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని బాపట్ల పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు అయిన శాసనసభ్యుడు ఏలూరి సాంబశివరావు సూచించారు. తుఫాన్ పట్ల ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఏలూరి సాంబశివరావు సోమవారం నియోజకవర్గంలో విస్తృత పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ తుఫాను కారణంగా శనగ, మిరప, ప్రత్తి పంటలు దెబ్బతినే ప్రమాధం ఉందని, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. అనంతరం స్థానిక నాయకుడు నరాలశెట్టి కృష్ణ సతీమణి అయిన దుర్గమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళి అర్పించారు. అదే విధంగా నెహ్రూకాలనీలో ఇటీవల మరణించి సయ్యద్ సుభాని కుటుంబ సభ్యులను పరామర్శిచారు. వాటితో పాటు అంబేద్కర్‌కాలనీరి చెందిన ఆర్టీసీ డ్రైవర్ దేవరపల్లి నల్లయ్య మరణించగా ఆయన నివాస గృహానికి వెళ్లి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి, ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలున్నారు.

# విజయవంతంగా టిడిపి కార్యవర్గ ఎంపిక

చీరాల, మేజర్ న్యూస్: పట్టణ తెలుగుదేశం పార్టీ వార్డుల కార్యవర్గం మరియు బూత్ ఇన్‌చార్జిల ఎంపికను నియోజకవర్గ నాయకులు విజయవంతంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జి ఎంఎం కొండయ్య సూచనల మేరకు సోమవారం స్థానిక కళ్యాణ మండపంలో స్టీరింగ్ కమిటీ గజవల్లి శ్రీనివాసరావు, డేటా నాగేశ్వరరావు, ఉసురుపాటి సురేష్‌ల ఆధ్వర్యంలో వార్డు కార్యవర్గ సభ్యులను, బూత్ ఇంచార్జిలను ఎంపిక చేసి, ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో 1వ వార్డు అధ్యక్షుడు తేళ్ళ రూబేన్, ప్రధాన కార్యదర్శి తిరువీధుల మురళి, 5వ వార్డు అధ్యక్షుడు గుత్తికొండ వెంకయయ,



ప్రధాన కార్యదర్శి అవ్వారు కుమార్, 16వ వార్డు అధ్యక్షుడు దాసరి రామారావు, ప్రధాన కార్యదర్శి చీమకుర్తి ప్రకాష్, 17వ వార్డు అధ్యక్షుడు పంది భాస్కర్, ప్రధాన కార్యదర్శి అచ్చుల వెంకటేశ్వర్లు, 23వ వార్డు అధ్యక్షుడు పులుసుల శంకర శాస్త్రి, ప్రధాన కార్యదర్శి వేముల శ్రీను, 26వ వార్డు అధ్యక్షుడు రాసాల శ్రీను, ప్రధాన కార్యదర్శి అల్లూరి పిచ్చయ్యలు ఉన్నారు.

# చిరస్మరణీయుడు మాజీ ముఖ్యమంత్రి 'కొణిజేటి'

## అద్దంకిలో కొణిజేటి రోశయ్య వర్ధంతి వేడుకలు



అద్దంకి, మేజర్‌న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య రెండవ వర్ధంతి కార్యక్రమాన్ని అద్దంకిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాప్ నెట్ చైర్మన్ నియోజకవర్గం ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్య హాజరయ్యారు. గాంధీ బొమ్మ సెంటర్లోని కొనిజేటి రోశయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, వైకాపా పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, సంధి రెడ్డి రమేష్, గూడా శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ దేసు పద్మేష్, కౌన్సిలర్లు కొణిజేటి విజయలక్ష్మి, గుంజి కోటేశ్వరరావు, జబ్బార్, ఉడత్తు సురేష్, గుంటూరు మాధవరావు, రఘురామగుప్త, గోపు శ్రీనివాసరావు, కూరపాటి రామకోటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

# 22వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో కందుల

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని 22వ వార్డులో "బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ "కార్యక్రమం నిర్వహించారు. రాబోయే తెలుగు దేశం ప్రభుత్వంలో ప్రజలకు అందించబోయే సంక్షేమ ఫలాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మార్కాపురం పట్టణంలో త్రాగునీటి సమస్య తలెత్తినప్పుడు తమ సొంత నిధులతో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసామని, పట్టణంలోని దాదాపు ప్రతి సిమెంట్ రోడ్డు తమ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోని వేయడం జరిగిందని ఏ అభివృద్ధి జరిగినా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగిందని తెలియజేశారు. ఇప్పుడు మార్కాపురంలో ఎక్కడ ఏ భూములు ఖాళీగా కనపడినా వైసిపి నాయకులు ఆభూమిపై వాలిపోయి ఆక్రమిస్తున్నారని, చివరకు పేదలకు చేరవలసిన రేషన్ బియ్యం కూడా వదలకుండా దోచుకు తింటూ కోట్ల రూపాయలు వెనక వేస్తున్నారని మార్కాపురంలో ఎక్కడ చూసినా భూమాఫియా, బియ్యం మాఫియా లే రాజ్యమేలుతున్నాయని వచ్చే ఎన్నికల్లో వైసీపీని గెలిపిస్తే ఇక ప్రజలు ఊర్లు వదిలి పారిపోవాల్సిందేనని ఉద్ఘాటించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని తద్వారా ఒక ఓటుతో మార్కాపురం ప్రత్యేక జిల్లా సాధన, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి, పాదిలి మండల ఆయికట్టుకు వెలుగొండ ప్రాజెక్టు సాగునీరు అందిస్తామని మరొకసారి ప్రజలకు మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం నాయకులు, 22 వార్డు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆరోగ్యమిత్ర దర్శనం రాంబాబు సేవలు మరువలేనివి

## రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్

పెద్ద దోర్నాల మేజర్ న్యూస్ : రోగులకు ఆరోగ్యశ్రీ సేవలు చేకూర్చడంలో ఆరోగ్యమిత్రదర్శనం రాంబాబు అందించిన సేవలు మరువలేనివని, రాంబాబు మరణం వైద్య శాఖకే కాకుండా అందరికీ తీరని లోటని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రగాఢ సంతాపం తెలిపారు. నవంబర్ 26న అయినముక్కుల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరోగ్య మిత్ర దర్శనం రాంబాబు మృతి చెందినది విధితమే. ఈ మేరకు ఆరోగ్య మిత్ర దర్శనం రాంబాబు ఆదరణ కూడిక పెద్దదోర్నాల మండలం అయినముక్కల గ్రామంలో సోమవారం ఘనముగా జరిగింది. ఈ ఆదరణ కూడికకు ముఖ్య అతిథిగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్య మిత్ర దర్శనం రాంబాబు అందరివాడని, ఏ ఊర్లో, ఏ వాడలో ఎక్కడ విన్న ఆరోగ్య మిత్ర రాంబాబు చాలా మంచోడని, అందరినీ చిరునవ్వుతో పలకరిస్తూ ఆరోగ్యశ్రీ సేవలు రోగులకు చేకూర్చటంలో చురుకైన పాత్ర పోషించి మంచి పేరు తెచ్చుకుని అందరివాడిగా ప్రశంసలు అందుకున్నారన్నారు.




ఈ ఆదరణ కూడికలో వైకాపామండల కన్వీనర్ ఘంటా వెంకట రమణారెడ్డి, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, గ్రామ సర్పంచి చిత్తూరి హారిక, ఉప సర్పంచ్ .దూదేకుల రసూల్, వైకాపా నాయకులు చిట్యాల యోగిరెడ్డి, యక్కంటీ. మల్లారెడ్డి, యక్కంటి. లింగారెడ్డి, చిట్యాల శ్రీనివాసరెడ్డి ,ఉపాధ్యక్షుడు నాగయ్య, న్యాయవాది దర్శనం. సుధీర్ బాబు, దైవజనులు జేఎల్ఎం వ్యవస్థాపకులు గుర్రం జాషువా, విజయకుమార్, తంగిరాల యాకోబు, డి యోబు,దర్శనం యోహాను, బొప్పూరి ప్రభుదాస్, గౌతమ్.ఎల్లయ్య, బరిగల.దేవయ్య, పూర్ణకంటి. జాషువా, తంగరాల సురేష్, పి.చంద్ర, అశోక్, కొండపోగు డేవిడ్, పులికూరి డానియల్, పలువురు గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఇంటూరి

ఉలవపాడు మేజర్ న్యూస్ మండలంలోని పలు తుఫాన్ షెల్టర్లకు వెళ్లి,బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు.అక్కడ కల్పిస్తున్న వసతులు, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. పండ్లు,బిస్కెట్ ప్యాకెట్లు,ఇతర ఆహార పదార్థాలను బాధితులకు అందజేశారు. బాధితులకు నాగేశ్వర రావు భరోసా కల్పించారు. మన్నేటికోట పంచాయతీ పరిధిలోని జివిఆర్ ఎస్టి కాలనీలో పునరావాస కేంద్రానికి వెళ్లి బాధితులతో మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ గత ఏడాది కూడా ఇదే పరిస్థితి వచ్చిందని,అప్పుడు ఎవరూ పట్టించుకోకపోతే, కాలనీవాసులకు తాను అండగా నిలిచి నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.ఉలవపాడులోని కోటిరెడ్డి గుంట,వెంగారెడ్డి కుంట వాసులు ఆశ్రయం పొందుతున్న ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి వసతులు పరిశీలించారు. విద్యుత్ సౌకర్యం లేకపోవడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ చోట్ల పునరావాస కేంద్రాల్లో వసతులు సరిగా కల్పించని విషయాన్ని నాగేశ్వరరావు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సబ్ కలెక్టర్ అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.



కరేడు పంచాయతీ లోని బాల కోటయ్య సంఘం వద్ద పునరావాస కేంద్రానికి నాగేశ్వరరావు వెళ్లారు. బాలకోటయ్య సంఘం, మర్రిచెట్టు సంఘం, వాకా ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన ఓబిసి ఉప కోట లేని మహిళా రిజర్వేషన్ చట్టం అంగీకారం కాదు

## రాష్ట్ర బీసీ సంఘాల అధ్యక్షుడు కేసన శంకర్రావు



త్రిపురాంతకం, మేజర్ న్యూస్. కేంద్ర ప్రభుత్వం నూతన పార్లమెంటు భవనంలో ప్రత్యేక సమావేశాల్లో తొలి రెండు రోజుల్లో నారీ శక్తి వందన్ 2023 పేరుతో మహిళా రిజర్వేషన్ బిల్లు రెండు సభల్లో వేరువేరు గా ఆమోదించడం చరిత్రలో ఒక మైలు రాయి లాంటిదని రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు కేశన శంకర్‌రావు సోమవారం విలేకరుల సమావేశంలో అన్నారు. కార్తీకమాస సందర్భంగా త్రిపురాంతంలోని ఉభయ దేవాలయాలను దర్శించుకున్న అనంతరం శంకర్రావు విలేకరులతో మాట్లాడుతూ దేశంలోని రాష్ట్రల్లో ఈబిల్లు ప్రవేశపెట్టం ఆమోదించటం జిల్లా మహిళాలోకం గర్వించ తగినదని ఆయన అన్నారు. 33 శాతం సభల్లో మహిళలకు భాగస్వామ్యం పెంచుట కొరకు 128వ సవరణ చట్టం రాజ్యాంగంలో 334 ఆర్టికల్‌కు అదనంగా ఏ అను కొత్తఆర్టికల్‌ను చేర్చుట కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అయితే మహిళ రిజర్వేషన్ బిల్లు అమలు ఎప్పుడో .... బిల్లును లోక్ సభలో ప్రవేశ పెట్టినప్పుడు హెూం మంత్రి హెూదాలో మాట్లాడుతూ 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలు కాగానే జనగణన మొదలవుతుందని ఆ తరువాత వెంటనే నియోజకవర్గాల కమిషన్ ఏర్పాటు చేస్తామని డీలిమినేషన్ పూర్తికాగానే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు అవుతుందని శంకర్రావు తెలిపారు. మహిళల కోసం పెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు తొందరగా అమలు చేస్తే అది కేంద్ర ప్రభుత్వానికి మేలు జరుగుతుందని అన్ని వర్గాలు మహిళలు సంతోషం వ్యక్తం చేస్తారని శంకర్ రావు అభిప్రాయం వ్యక్తం చేశారు. శంకర్రావు వెంట నియోజకవర్గ మండల స్థాయి బిసి సంఘాల నాయకులు వెంకటేశ్వర్లు శ్రీను రామయ్య అంజి పిచ్చయ్య తదితరులు ఉన్నారు

# కొండేపి ఎమ్మెల్యేకి జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలిపిన కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరి



జరుగుమల్లి మేజర్‌న్యూస్: కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోలా సి బాల వీరాంజనేయ స్వామి సోమవారం జన్మదిన వేడుకలు సందర్భంగా స్వగ్రామమైన తూర్పునాయుడుపాలెం గ్రామంలో ఈ వేడుకలు జరుపుకున్నారు ఈ వేడుకలు జరుపుకునేందుకు కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరు రాంబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే స్వామికి సాల్వతో కలిపి పుష్ప గుచ్ఛం ఇచ్చి ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరు రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఏడాది జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆయన ఆకాశించారు.

# సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కమిషనర్‌కి కలసిన బీజేపీ నాయకులు



గిద్దలూరు మేజర్‌న్యూస్: మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్యని పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు ,జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు మున్సిపల్ ఆఫీస్‌లో కలసి గిద్దలూరు పట్టణంలో పెరుగుతున్న పాపులేషన్ కి అనుగుణంగా రోడ్ లు లేవని ఉన్న 20 అడుగుల రోడ్ ల మీద చిరు వ్యాపారులు తోపుడు బండ్లు పెడుతూ ట్రాఫిక్ అంతరాయం జరుగుతుంది కావున రోడ్ లకు మార్కింగ్ వేసి చిరు వ్యాపారులు వ్యాపారం చేసుకునే విధంగా మార్కింగ్ వేసి ప్రజల ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని అలాగే స్థానికంగా ఉన్న కౌన్సిలర్ లు కొంత మంది వారు కొంత తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి కొన్ని చోట్ల వారి అనుచరులకు బంకులు పెడుతున్నారు అటు వంటి వాటిని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని నిరోధించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది

# 'విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపుతున్న వైసీపి ప్రభుత్వం'

కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వైసీపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక సార్లు విద్యుత్ చార్జీలు పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై భారం మోపుతూ సామాన్యులను దోచుకుంటు న్నదని కనిగిరి అసెంబ్లీ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి రమణయ్య విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా బిజెపి కనిగిరి అసెంబ్లీ కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య ఆధ్వర్యంలో కనిగిరి ఎలక్ట్రికల్ డివిజనల్ అధికారి కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచడం ద్వారా మిగతా అన్ని రంగాలపై భారం పడడంతో ఆభారం మళ్లీ తిరిగి పేద సామాన్య మధ్యతరగతి కుటుంబాలపై పడుతుందని గుర్తు చేశారు. విద్యుత్ చార్జీలు తోపాటు అదనంగా ట్రూ అప్ చార్జీలు మోపుతూ ఈ వైసీపీ ప్రభుత్వంలో పేద ప్రజలు బతికే పరిస్థితి లేదని అన్నారు.ఇటువంటి ప్రభుత్వాన్ని రాష్ట్రం నుంచి తరిమి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా బిజెపి అధికార ప్రతినిధి వడ్డీపాటి వెంకటేష్, అసెంబ్లీ కో కన్వీనర్ తిప్పలూరు శ్రీనివాసులు రెడ్డి, కనిగిరి నగర అధ్యక్షులు పగడాల హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి వెలిగండ్ల మండల బిజెపి అధ్యక్షులు మోరు బోయిన వెంకటరమణ, పీసిపల్లి మండల అధ్యక్షులు దగ్గుమాటి బలరామిరెడ్డి, కనిగిరి నగర ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి, గంజి మనోజ్, ముక్కు వెంకటరెడ్డి, మితికాల రమణయ్య, బి రాజేంద్ర, సాన వెంగళ రెడ్డి, సిహెచ్ మల్లికార్జున,సీదా మధు బాబు, మలేల గౌన్స్ ,జగన్నాధం నాగేస్వరరావు, ఉపాల రామకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## సెమీ క్రిస్మస్‌కు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు విరాళం



దర్శి, మేజర్‌న్యూస్: సెమీ క్రిస్మస్ కార్యక్రమానికి మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు విరాళం అందచేశారు. దర్శి మండలం పాస్టర్స్ ప్రేయర్ ఫెలో షిప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెమీ క్రిస్మస్‌కు రూ.10వేలు మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు విరాళం అందచేశారు. ఆ నగదు శిద్దా కార్యాలయం ప్రతినిధి మండాది సుబ్బారావు సోమవారం పాస్టర్లకు అందచేశారు. సెమీ క్రిస్మస్‌కు ఆర్థిక సహాయం మాజీ మంత్రి శిద్దాకు పాస్టర్‌లు జి.యేసు దాస్, దేవ ప్రసాద్, దానియేలు పాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## అమర గాయకుడు ఘంటసాల



దర్శి, మేజర్‌న్యూస్: తెలుగు ప్రజలు మరచి పోలేని అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు అని తహసీల్దార్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 102వ జయంతోత్సవం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో సోమవారం ప్రముఖ సంఘ సేవకులు జీవరత్నం అధ్యక్షతన, జయంతోత్సవ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు తహసీల్దార్ కావేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంతవరకు తెలుగు గాయకుడిగా, మరచిపోనీ అమర గాయకుడు ఘంటసాలఅని ఆయన కొనియాడారు. ప్రముఖ సంఘ సేవకులు నేషనల్ అవార్డు గ్రహీత జీవి రత్నం మాట్లాడుతూ ప్రపంచంలో మధుర గాయకుడిగా స్వాతంత్ర సమరయోధులుగా రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న మహనీయుడు ఘంటసాల వెంకటేశ్వరరావు ఆయనకు భారతరత్న అవార్డు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం కృషితో ప్రకటించవలసిందిగా ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఆకుల రవిశంకర్, గర్నెపూడి ప్రేమ్ కుమార్, తలారి దేవప్రసాద్, రాచపూడి మోషే, వలస రవి, కార్యనిర్వహక సభ్యులు గోగు వెంకటేశ్వర్లు, రెవిన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## భవిష్యత్తు తరాలకు చంద్రబాబే దిక్సూచి



దర్శి, మేజర్‌న్యూస్: భవిష్యత్తు తరాలకు మార్గదర్శం చంద్రబాబు అని జిల్లా మాజీ లీగల్ సెల్ అధ్యక్షులు పరిటాల సురేష్ అన్నారు. బాబు కోసం, భావి తరాల భవిష్యత్ కోసం, శింగరకొండ నుండి శ్రీశైలంవరకు సైకిల్ యాత్ర, పోతవరం, మోటుపల్లి, తానంచింతలలో సైకిల్ యాత్ర సోమవారం జరిగింది. పరిటాల సురేష్ చేపట్టారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ, అభివృద్ధిలో టీడీపీ హయాంలో శర వేగంగా జరుగుతుంటే, వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత వాటిని చెడ గొట్టడం చేయడం వైసీపీ అరాచకాలకి అడ్డు లేకుండా పోయింది అన్నారు. భవిష్యతే తరాలకు చంద్రబాబు నాయుడు గెలవడం ఎంతైనా అవసరం అన్నారు. కాబట్టి రాష్ట్ర భవిష్యత్ కోసం అందరం కలిసి చంద్రబాబు నాయుడును మనం ముఖ్యమంత్రిగా చేయడం అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి నారాయణ, కోమిరిశెట్టి సత్యం, వెంకటరామయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజలు ఎవరు ఇంటి నుండి బయటకి రావద్దు: జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: అత్యవసర పరిస్థితులలో మినహా ప్రజలు ఎవరు ఇల్లు వదిలి బయటకి రావద్దని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ జిల్లా ప్రజలకు సూచించారు. డిసెంబర్ 4న సోమవారం జిల్లా కలెక్టర్ రంజిత్ భాష , ఎస్పీ వకుల్ జిందాల్ , బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి , సూర్యలంక సముద్ర తీరాన్ని పరిశీలించి ఎన్ డి అర్ ఎఫ్ దళాలకు, పోలీస్ అధికారులకు పలు సూచనలు తెలియ జేసినారు. తుఫాన్ షెల్టర్లలో ఉంటున్న వారిని పరామర్శించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సమాచారం మేరకు బాపట్ల జిల్లాలో మైచాంగ్ తుఫాను ప్రభావంతో సోమవారం రాత్రి నుండి మంగళవారం మధ్యాహ్నం వరకు ఈదురు గాలులతో కూడిన భారీ నుం డి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉం దన్నారు. దానికి అనుగుణంగా ఎటు వం టి సమస్యలు వచ్చిన వాటిని సమర్థవ ంతంగా ఎదుర్కొనుటకు జిల్లా పోలీస్ శాఖను అప్రమత్తం చేయడం జరిగింద న్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక జెసిబిని, కట్టర్ మిషన్లను, రోప్ లను, గజ ఈతగాళ్లనుఅందుబాటులో ఉంచామ న్నారు. గతంలో జరిగిన పరిణా మాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో 24 ప్రమాదకరమైన వంతెనలను గుర్తించి అక్కడ పోలీస్ సిబ్బందిని నియమించా మన్నారు. తుఫాను ముంపుకు గురవడానికి అవకాశం ఉన్న గ్రామాలలో సుమారు 300 వరకు పోలీస్ అధికారులు, సిబ్బంది నియమించడం జరిగిందన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో 60 మం ది పోలీస్ సిబ్బందిని అత్యవసర సేవల కోసం అందుబాటులో ఉంచామన్నారు. అత్యవసర పరిస్థితులలో మినహా ఎవరు బయటకు రావద్దని జిల్లా ప్రజల కు ఎస్పీ సూచించారు. ఇతర శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడానికి పోలీస్ శాఖను సన్నద్ధం చేశామన్నారు. అత్యవసర పరిస్థితులలో పోలీస్ శాఖ తక్షణ సహాయం కొరకు జిల్లా ప్రజ లు డయల్ 100, 112 (లేదా) పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 833381 32 28 (లేదా) స్థానిక పోలీసు అధికారుల కు సమాచారమివ్వాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## నర్సింగోలులో రూ.20 కోట్లతో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వం 2019 న అధికారంలోకి వచ్చింది వచ్చిన వెంటనే పేద ప్రజల కోసం వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కూడా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మండల పరిషత్ అధ్యక్షురాలు బెల్లం నిర్మల సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని నర్సింగ్ హెూల్ గ్రామంలో జగన్ కార్యక్రమం నోడల్ అధికారి ఎం.అంజలీదేవి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఈ సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ కార్యక్రమం ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ పేదల ప్రజల సంక్షేమ కోసం ఇచ్చిన మాటను నెరవేర్చుకుంటూ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి పేదరికం నిర్మూలన కోసం ఈ ప్రభుత్వం పని చేస్తుందని మరోసారి గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు పేర్లు పెట్టి సంక్షేమ పథకాలు పచ్చ చొక్కాలికే పరిమితం అయ్యాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏ ఇక్కయ్య గ్రామ నాయకులు పి కృష్ణారావు మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఆ గ్రామ వైసిపి నాయకుడు కుంచాల బ్రహ్మయ్య, సచివాలయ సిబ్బంది కలగుంట సుబ్బారావు, ఎంపీడీవో పి.రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రవి పాల్గొన్నారు.

## భైరవకోనలో ఎంపీపీ మూడమంచు పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్దిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో కార్తీక సోమవారం సందర్భంగా స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులతో ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా యంపిపి దంపతులు కుటుంబసభ్యులు ముందుగా స్థానిక జలపాతం వీక్షించి జలపాతం వద్ద దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్దు రమణారెడ్డి ఆధ్వర్యంలో అర్చకబృందం ప్రత్యేకపూజలు చేసి సత్కరించారు. అనంతరం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శించుకుని పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు విశేషపూజలను నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్దురమణారెడ్డి అధ్వర్యంలో యంపిపి దంపతులను కుటుంబ సభ్యులను పూలమాలలు దేవస్థానం పట్టువస్త్రాలతో సత్కరించగా అర్చకబృందం ఆశీర్వదించారు. అదేవిధంగా కార్తీకమాసం సందర్భంగా స్థానిక జలపాతంవద్ద దేవస్థానం పరిసరాలలో దాతల సహకా రంతో చైర్మన్ సిద్దురమణారెడ్డి సిద్దు వెంకటరెడ్డి అధ్వర్యంలో చేపట్టిన ఆధునీకరణ పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో యంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు దంప తులు, కుటుంబ సభ్యులు, దేవస్థానం చైర్మన్ రమణారెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, అర్చకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే స్వామి జన్మదిన వేడుకలు



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: కొండెపి శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి జన్మదిన సందర్భంగా సోమవారం మండల పరిధిలోని బింగినపల్లి గ్రామంలో ఎస్టి కాలనీ చర్చి నందు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని డోలా బాల వీరాంజనేయ స్వామి అత్యధిక మెజారిటీతో మూడోసారి శాసనసభ్యులుగా ఎన్నికై మంత్రివర్గంలో కీలకమైన పదవిని అధిరోహించాలని ప్రార్థనలు చేశారు. అనంతరం వారు ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ కట్ చేశారు. కాలనీలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిగినపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూడి రోసి రెడ్డి, సీనియర్ నాయకులు సన్నేబోయిన మాలకొండయ్య, దాసూరి మధు రెడ్డి, అల్లాడి ఏడుకొండలు, నూకసాని నరసింహం, నూకసాని శివకోటయ్య, మంచు మాలకొండయ్య, పొనుకోటి గోవింద్, ఎస్‌టి కాలనీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రస్టేషన్లో ఉన్న అధికార పార్టీ నాయకులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అధికార పార్టీ ప్రస్టేషన్, ఆందోళనలో ఉందని,ఫలితంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి,లొంగదీసుకోవాలని చూస్తున్నదని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు.మండల కేంద్రమైన భట్టిప్రోలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం పార్టీ అధ్యక్షుడు కుక్కల వెంకటేశ్వరరావు అధ్యక్షతన స్థానిక శ్రీవాసవికన్యకాపరమేశ్వరి దేవస్థానం ఆవరణలో జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాయిబాబా మాట్లాడుతూ ఓటర్ల జాబితాలలో అక్రమాలు సృష్టించి,ఎన్నికలలో లబ్ది పొందాలని అధికార పార్టీ కుటిల యత్నాలు చేస్తున్నదన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వుండి అధికార పార్టీ ఆగడాలను ఎప్పటికప్పుడు నిరోధించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు షూరిటీ–భవిష్యత్ కు గారంటీ కార్యక్రమాన్ని ప్రజలలోనికి తీసుకెళ్లాలని అన్నారు. ప్రస్తుతం వాతావరణ శాఖ ప్రకటించిన మీచౌంగ్ తుఫాన్ కారణంగా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ఆపదలో ను న్నవారికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆపన్న హస్తం అందించాలని కోరారు.గ్రామంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలు అవకతవకలపై ఆధారాలతో రుజువు చేశామని,అవి ఒప్పో, తప్పో చెప్పాలిగాని,మేము ఆరోపించిన సమస్యలపై స్పందించక,అనవసరపు వ్యాఖ్యానాలు చేయటం సరికాదన్నారు.ఇన్నేళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో తాను ఎప్పుడూ కులమత బేధం చూపించలేదని సాయిబాబా తెలిపారు.అలాంటి రాజకీయం చేసే వక్రబుద్ధి తనకు లేదన్నారు.స్థానిక వైసిపి నాయకులు అభివృద్ధిని మరచి,దోచుకోవటం దాచుకోవటం, కులమత వర్గ బేధాలుగా గొడవలు పెట్టి రాజకీయాలు చేస్తున్నారని,ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నా రని సాయిబాబా పేర్కొన్నారు. రాజకీయ నాయకులు గానీ, వ్యాపార సంస్థల అధిపతులు గాని సమాజంలో అభివృద్ధి చెంది,పేరు ప్రఖ్యాతులు గడించాలంటే వార్తా సంస్థలే ముఖ్య కారణం,అటువంటి వార్త సేకరణ విలేకరులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారు,వారి వ్యాఖ్యలను బేషరతుగా వెనక్కు తీసుకొని విలేకరులకు అపాలజీ చెబితే సమాజం మెచ్చుకుంటుందని సాయిబాబా ఈ సందర్భంగా హితవు పలికారు. సమావేశంలో యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,బట్టు మల్లికార్జునరావు,యడ్ల జయసిలరావు,కనపర్తి సుందర్రా వు, సయ్యద్ సిరాజుద్దీన్,యార్లగడ్డ పాండురంగారావు లు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో కంభం సుధీర్, ఆదిన బసవన్నయ్య,తాండవ కృష్ణ,కలాం తదిత నాయ కులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వీఆర్ఓలు బదిలీలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో వీఆర్వోలు బదిలీలు జరిగినట్లు తహసీల్దార్ నయీమ్ అహమ్మద్ తెలిపారు. పసుపుగళ్ళు వీఆర్వో సుశీల రాణి ని ఊళ్ళగల్లుకు బదిలీ చేశారు. ఊళ్ళగల్లులో పనిచేస్తున్న రమణను పసుపుగళ్ళుకు బదిలీ చేశారు. నాయుడు పాలెంలో పనిచేస్తున్న రవి శంకర్‌ను పోలవరం బదిలీ చేశారు. ముండ్లమూరులో పనిచేస్తున్న బ్రహ్మ తేజను నాయుడు పాలెం బదిలీ చేశారు. పులిపాడు గ్రామ సర్వేయర్‌ను కెల్లంపల్లికి, వేముల బండ వీఆర్వోగా పనిచేస్తున్న జాన్ లిపిని తహసీల్దార్ కార్యాలయంకు బదిలీ చేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

## తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: తూఫాన్ పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం ఇవ్వాలని తహసీల్దార్ నయీమ్ అహమ్మద్ కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు సోమవారం అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా తహసీల్దార్ మాట్లాడుతూ చాప్టలు వాగులు వద్ద వీఆర్వోలు, వి.ఆర్.ఎలు కాపలా ఉండాలని కోరారు. ప్రాణ, ఆస్థి, పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## పిచ్చయ్యకి జాతీయ ఉత్తమ సేవా అవార్డు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య జాతీయ ఉత్తమ సేవా పురస్కారం- 2023 అందుకున్నారు. పల్నాడు జిల్లా చిలకలూరి పేటకు చెందిన అంతర్జాతీయ గుర్తింపు ఉన్న జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్తిక మాస సందర్భంగా బుధవారం జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో అధ్యక్షులు పి. బాలాజీ ఈ అవార్డ్ ప్రదానం చేశారు. మొర్రి పిచ్చయ్య గత 20 సంవత్సరాల నుంచి విద్యాభివృద్ధితో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేస్తున్నందున వీరి సేవలను గురించి అవార్డ్ ప్రధానం చేశామని సంస్థ అధ్యక్షులు బాలాజీ తెలియజేశారు. అవార్డు గ్రహీత పిచ్చయ్యను పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

## ప్రపంచ నేల ఆరోగ్యదినోత్సవం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఏ మొక్క అయినా తనకు కావలసిన పోషక పదార్థాలలో 5 శాతం భూమి నుండి గ్రహిస్తుందని, భూమిలో జీవ పదార్థం అభివృద్ధి చెందాలంటే, సేంద్రియ కర్బనం 3 శాతం ఉండాలనీ, కానీ




ఇప్పుడు 0.5 శాతం లోపు ఉంది. కర్బన శాతాన్ని పూర్వ స్థితికి తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉందని మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు, యంపిడి.యుగకీర్తి, తహసీల్దారు ప్రసాద్ తెలిపారు. ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వివిధ గ్రామాల సర్పంచ్‌లు, యంపిటిసిలు, అధికారులకు రైతులకు నేల ఆరోగ్యంపై అవగాహన కల్పించడం జరిగింది.

## ఎమ్మార్వో ఆఫీస్‌లో తుఫాన్‌పై సమావేశం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తహశీల్దార్ వారి కార్యాలయంలో తుఫాన్‌పై అధికారులతో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సీతారామయ్య ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలు అధికారులకు తెలియజేశారు.



# కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

## - తెలంగాణలో సత్తా చాటిన కాంగ్రెస్ - ఏపిసిసి సభ్యులు మెడబలిమి వెంకటేశ్వరరావు





యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, మల్లికార్జునఖర్గె, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ఛాంపియన్‌లుగా నిలిచి నాయకులను, కార్యకర్తలను ఒకే తాటిపైకి తీసుకొచ్చి కాంగ్రెస్‌ను విజయ పదంలో నడిపించడం శుభపరిణామం అని ఏపిసిసి సభ్యులు ఎర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో దొరల అవినీతి కుటుంబ పాలనకు ప్రజలు విసిగి వేసారి ప్రగతి భవన్ కోటలు బీటలు వారేలా తీర్పునిచ్చారని కాంగ్రెస్ పార్టీ మాటల పార్టీ కాదని చేతల పార్టీ అని ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందన్న పూర్తి నమ్మకం విశ్వాసంతో బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. తెలంగాణలో నియంత నిరంకుశ,కుటుంబ పాలనను అక్కడి ప్రజలు ఏ విధంగా తిరస్కరించారో అలాగే ఇతర రాష్ట్రాలలో అధికారంలో ఉన్న నాయకుల అవినీతి అక్రమాలను ప్రజలు ఎంతో సహనంతో విజ్ఞతతో గమనిస్తున్నారని ఎన్నికల సమయంలో తమ ఓటు ద్వారా ప్రతాపం చూపిస్తారన్న విషయాన్ని అధికారంలో ఉన్న నాయకులు గమనించాలని హితవు పలికారు. అధికారం అశాశ్వతం మనం చేసే మంచి పనులు శాశ్వతం అన్న సత్యాన్ని గుర్తించాలని, అధికార దర్పంతో, అవినీతి సొమ్ముతో కుటుంబ పాలనతో విర్రవీగుతున్న నాయకులు తెలంగాణ ఎన్నికలను గుణపాఠంగా నేర్చుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మేనిఫెస్టోను అమలు చేసి ప్రజల ఆశీస్సులతో పేద బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రజారంజకమైన సుపరిపాలనను అందిస్తుందన్నారు. దక్షిణ భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ నిన్న కర్ణాటకలో నేడు తెలంగాణలో ఇప్పటికే తమిళనాడులో మిత్రపక్షంగా ప్రజల మన్ననలను పొందుతూ త్వరలో దక్షిణ భారతదేశాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకుంటుందన్న దీమాను వ్యక్తం చేశారు. తెలంగాణ ఎన్నికల్లో ఆదరించిన ప్రజలకు గెలిచిన అభ్యర్థులకు సహకరించిన కార్యకర్తలకు వెన్నంటే ఉండి ప్రోత్సహించిన హైకమాండ్ పెద్దలకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గెంపూడి బాలకృష్ణారెడ్డి, మంత్రు నాయక్, శివ బాలాజీ, దాసు, చంటయ్య, ఏడుకొండలు, నాసరయ్య, బాషా, నరసింహులు, అచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గంగసాని జన్మదిన వేడుకలు

### - గంగసానిని సత్కరించిన హాజీ గౌస్



పామూరు, మేజర్‌న్యూస్: వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం వైసిపి కార్యాలయంలో హుస్సేన్ రెడ్డి 53వ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. జన్మదిన వేడుకలలో ముస్లిం మైనారిటీ సెల్ నియోజవర్గ గౌరవ అధ్యక్షులు షేక్. హాజీ గౌస్, వైకాపా సేవాదళ్ మండల అధ్యక్షులు షేక్ సంసూర్ గంగసాని హుస్సేన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. చిలంకూరు, తూర్పు కోడిగుడ్లపాడు, ఇనిమెర్ల సర్పంచ్‌లు మలినేని శ్రీనివాసులు, దారపనేని కొండబాబు, సిద్ధమూర్తి నారాయణరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, బద్దిపూడి మార్కు, షేక్ నాయబ్ రసూల్, చాంద్ బాషా, ఖాదర్ బాషా, గట్ల విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోక జయమ్మను అభినందించిన చంద్రబాబు



పామూరు, మేజర్‌న్యూస్: మన టిడిపి సోషల్ మీడియా యాప్‌ను సమర్థవంతంగా ఉపయోగిస్తూ ఎప్పటికప్పుడు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను, టిడిపి యాప్ ద్వారా చేరవేస్తున్న పోక జయమ్మ ను టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందిస్తూ లేఖను పంపారు. మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన పోక జయమ్మ తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సమాచారాన్ని రాష్ట్రంలో జరుగుతున్న అధికార పార్టీ అన్యాయాలను ప్రజలకు తెలియపరుస్తూ పదివేల పాయింట్లు సాధించడం పట్ల చంద్రబాబు అభినందనలు పంపారు. సోషల్ మీడియా ప్లాట్ఫారంలో మన టిడిపి పేజీలను ఫాలో అవుతూ పోస్టులకు లైక్ చేస్తూ మీరు స్పందిస్తున్న తీరు అభినందనీయమని సన్నిహితులు, బంధుమిత్రులకు కూడా సోషల్ మీడియాలో మన టిడిపికి సపోర్ట్ చేసేలా ప్రోత్సహించాలని కోరుతూ అభినందన లెటర్ ను పంపినట్లు జయమ్మ తెలిపారు. రానున్న ఎన్నికలలో డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపు కోసం తాను అహర్నిశలు శ్రమించి విజయానికి కృషి చేస్తానని తెలిపారు.

## ఆరోగ్యమిత్ర దర్శనం రాంబాబు సేవలు మరువలేనివి

### - రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: రోగులకు ఆరోగ్యశ్రీ సేవలు చేకూర్చడంలో ఆరోగ్యమిత్రదర్శనం రాంబాబు అందించిన సేవలు మరువలేనివని, రాంబాబు మరణం వైద్య శాఖకే కాకుండా అందరికీ తీరని లోటని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రగాఢ సంతాపం తెలిపారు. నవంబర్ 26న అయినముక్కుల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరోగ్య మిత్ర దర్శనం రాంబాబు మృతి చెందినది విధితమే. ఈ మేరకు ఆరోగ్య మిత్ర దర్శనం రాంబాబు ఆదరణ కూడిక పెద్దదోర్నాల మండలం అయినముక్కల గ్రామంలో సోమవారం ఘనముగా జరిగింది.



ఈ ఆదరణ కూడికకు ముఖ్య అతిథిగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్య మిత్ర దర్శనం రాంబాబు అందరివాడని, ఏ ఊర్లో, ఏ వాడలో ఎక్కడ విన్న ఆరోగ్య మిత్ర రాంబాబు చాలా మంచోడని, అందరినీ చిరునవ్వుతో పలకరిస్తూ ఆరోగ్యశ్రీ సేవలు రోగులకు చేకూర్చటంలో చురుకైన పాత్ర పోషించి మంచి పేరు తెచ్చుకుని అందరివాడిగా ప్రశంసలు అందుకున్నారన్నారు. ఒకరి జన్మదినము కంటే మరణ దినం మేలని, సుగంధ తైలము కంటే మంచి పేరుమేలని గుర్తు చేశారు. ఇలాంటి మంచి పేరు తెచ్చుకోవడం అభినందనీయమన్నారు. మన జననముతో బంధాలు కలుస్తాయి. మన మరణముతో జ్ఞాపకాలు మిగులుతాయి అన్నారు. సమాజంలో మనము అందించే సేవలు కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెడతాయని గుర్తు చేశారు. ఏసుక్రీస్తు పునరుత్థానములో మృతులైన ప్రతివారు లేస్తారని క్రైస్తవుల విశ్వాసమని, మృతులలో మనము చూస్తామన్న నిరీక్షణ కలిగి ఉండాలన్నారు. జీవించిన కాలములో మనం చేసిన క్రియలే మరణించినప్పుడు మనతో వస్తాయని గుర్తుంచుకోవాలని మంత్రి ఆదిమూలపు సురేష్ వివరించారు. ఈ ఆదరణ కూడికలో వైకాపా మండల కన్వీనర్ ఘంటా వెంకటరమణారెడ్డి, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, గ్రామ సర్పంచి చిత్తూరి హారిక, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, వైకాపా నాయకులు చిట్యాల యోగిరెడ్డి, యక్కంటీ మల్లారెడ్డి, యక్కంటి లింగారెడ్డి, చిట్యాల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు నాగయ్య, న్యాయవాది దర్శనం సుధీర్ బాబు, దైవజనులు జేఎల్ఎం వ్యవస్థాపకులు గుర్రం జాషువా, విజయకుమార్, తంగిరాల యాకోబు, డి.యోబు, దర్శనం యోహాను, బొప్పూరి ప్రభుదాస్, గౌతమ్ ఎల్లయ్య, బరిగల దేవయ్య, పూర్ణకంటి జాషువా, తంగరాల సురేష్, పి.చంద్ర, అశోక్, కొండపోగు డేవిడ్, పులికూరి డానియల్, పలువురు గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు..

# కుల గణన సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

## - జడ్పిటిసి తిరుపతిరెడ్డి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయం నందు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో కుల గణనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రకాశం జిల్లా జడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ నుండి మండలంలో జరిగే కుల గణన సర్వేను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అన్ని సచివాలయాల పరిధిలో పనిచేస్తున్నటువంటి సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, మండల స్థాయి అధికారులు కుల గణనలో పాల్గొనేవారు ఈ సర్వే పూర్తయ్యే వరకు మొబైల్ ఫోన్లు మార్చవద్దని సమాచారం ఇతరులకు షేర్ చేయవద్దు అన్నారు. ఈ సర్వేపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాతపూడి సుకుమార్ సచివాలయ సిబ్బందికి మండల స్థాయి అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు రామన మహాలక్ష్మి, తాసిల్దార్ ఎన్.వాసు, మాజీ జెడ్పిటిసి రామన తిరుపతి రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వర్లు, వైసీపీ నాయకుడు నాగూర్ యాదవ్, సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాలధారణ స్వాములకు భోజన వితరణ అభినందనీయం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో మాలధారణ స్వాములకు పట్టణానికి చెందిన మన్నేపల్లి మాల్యాద్రి విజయమ్మ కుమారుడు లక్ష్మీనరసింహ మోటార్స్ షోరూం అధినేత మన్నేపల్లి మహేంద్ర, లక్ష్మి దంపతులు భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం పీఠం నందు ఇండ్ల వెంకటసత్యం ఆధ్వర్యంలో అయ్యప్ప, గోవిందా, శివ, ఆంజనేయ, భవానీ మాలధారణ స్వాములకు భిక్షవసతి కల్పించిన భిక్షదాతలు మన్నేపల్లి మాల్యాద్రి విజయమ్మ దంపతులను కుటుంబ సభ్యులను స్వామివారి పట్టువస్త్రంతో సత్కరించి అభినందనలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వాములు, పట్టణానికి చెందిన పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఏపీయూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడుగా పాపారావు

చీరాల, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బాపట్ల జిల్లా గౌరవాధ్యక్షుడుగా సిద్ధం పాపారావు ఎన్నికైనట్లు అధికార ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక బాపయ్యనగర్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న పాపారావుకు రేపల్లెలోని సమావేశపు హాలులో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో సిద్ధం పాపారావు జిల్లా అధ్యక్షుడుగా ఎంపిక చేయబడ్డారు. గత 27 సంవత్సరాలుగా యూటీఎఫ్‌లో కీలకంగా వ్యవహరిస్తూ, మండల అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర మహాసభ ప్రతినిధిగా, రాష్ట్ర కౌన్సిలర్‌గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా అనేక కీలక పదవు లను పాపారావు నిర్వర్తించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా అధ్యక్షుడుగా ఎంపికైన సిద్ధం పాపారావును మండల శాఖ అధ్యక్షుడు ఎం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్, గౌరవాధ్యక్షుడు ఎన్ సూర్యనారాయణ, సిహెచ్ వెంకట్, పి పోతురాజు, ఎస్ ప్రసాద్, డి నారాయణ, పి సరళ, గురుమూర్తి, ఎన్ పేరయ్య, ఎన్ శ్రీనివాసరావు, పి ఆదిలక్ష్మి, బి వేణుగోపాలరావు, బీవీ రమేష్, ఎం వెంకయ్య, కేవీ సుబ్రమణ్యం, పి శ్రీనివాసరావు, ఎ నరసింహారావు తదితర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రముఖులు తదితరులు అభినందించారు.



# ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్:ం మండలంలో ఆడుదాం ఆంధ్రకు సంబంధించిన క్రికెట్, టెన్నిస్, వాలీబాల్, కోకో, ఇతర గేమ్స్‌కు సంబంధించిన కిట్లను సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా జడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు రామన మహాలక్ష్మి చేతుల మీదుగా పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి గుంటక తిరుపతి రెడ్డి మాట్లాడుతూ 15 సంవత్సరాలకు పైబడిన వారందరినీ క్రీడల్లో భాగస్వామ్యం చేయడం ద్వారా శారీరక, మానసిక, దృఢత్వం సంతోషాన్ని పంచుకోవడం జరుగుతుందన్నారు క్రీడా సంస్కృతిని విస్తృతం చేసే దిశగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. అందుకోసం ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వివిధ దశల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 15 నుండి జరిగే ఆటల పోటీల్లో మండల స్థాయిలో అందరు పాల్గొని నియోజకవర్గస్థాయిలో, జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో పాలుపంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామన తిరుపతి రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాతపూడి సుకుమార్, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వర్లు, సర్పంచులు గాలి తిరుపతిరెడ్డి, తాతపూడి సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శులు విజయ భాస్కర్ రెడ్డి, రాజశేఖర్, షేక్ రజియా, పద్మ, గిరిధర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కొణిజేటి రోశయ్య వర్ధంతి

చీరాల, మేజర్‌న్యూస్: మాజీ దివంగత ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతిని నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘ నాయకులందరూ ఘనంగా నిర్వహించారు. స్థానిక మహాత్మ గాంధీ క్లాత్ మార్కెట్ వద్ద ఉన్న రోశయ్య కాంస్య విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ చీరాల అభివృద్ధికి తన వంతు పూర్తి కృషి చేసిన మహానేత కొణిజేటి రోశయ్య అని గుర్తు చేశాడు. ఈ కార్యక్రమంలో జి.సాయి, చుండూరి రామప్రసాద్, సాధులూరి మల్లి ఖార్జునరావు, పూర్ణచంద్రరావు, కొండ్రు రత్నబాబు, మొహిద్దీన్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహాత్మగాంధీ క్లాత్ మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# అభివృద్ధి జగన్ తోనే సాధ్యం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి జగన్ తోనే సాధ్యం అని అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందే విధంగా కృషి చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని మండల వైకాపా కన్వీనర్ బిజ్జం సుబ్బారెడ్డి అన్నారు. మండలం లోని సింగన్న పాలెం గ్రామం లో ఎ. పి కు జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయం లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసిన ఘనత జగన్ కే దక్కుతుందని అన్నారు. పేద ప్రజలు అభ్యున్నతి కి అహర్నిశలు కృషి చేసారని అన్నారు. ఎస్. సి., ఎస్. టి, బి. సి ల కు అభివృద్ధి కి కృషి చేశారానిన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కందిమల్ల గీతంజలి, అధికారులు పాల్గొన్నారు.

# ఏపీలోనూ టిడిపి, జనసేన కూటమికి అపజయం తప్పదు

## - వైసిపి మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్



మార్కాపురం, మేజర్‌న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సత్తా ఏమిటో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తేలిపోయిందని వైసిపి మైనార్టీ నాయకులు గౌస్ మోహినిద్దీన్ అన్నారు. త్వరలో ఏపీలో జరిగే ఎన్నికల్లో కూడా టిడిపి జనసేన కూటమికి ఇదే తరహా ఫలితాలు ఎదురవు తాయని ఆయన వెల్లడించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన సత్తా ఏమిటో తెలుసుకొని వైసిపిపై విమర్శలు దిగేముందు వెనుక, ముందు ఆలోచించుకోవాలని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ హెచ్చరించారు. తన సత్తా ఏమిటో తెలుసుకోకుండా ఏపీలో సీఎం జగన్‌పై లేనిపోని ఆరోపణ చేస్తే తెలంగాణలో కంటే ఘోరంగా ఓటర్లు ఏపీలో తీర్పు ఇస్తారని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ తెలిపారు. పవన్ కళ్యాణ్ సత్తా ఏమిటో తెలంగాణలోనే తేలిపోయిందని, ఆయన రాజకీయాలు మానేసి సినిమాలు చేసుకుంటే బాగుంటుందని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ సూచించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని ఆయన తెలిపారు. ఏపీలో కూడా పోటీ చేసి డిపాజిట్లు పోగొట్టుకొని పరువు పోగొట్టుకునే కంటే పవన్ కళ్యాణ్ పార్టీని మూసేసి సినిమాలు చేసుకోవడం మేలని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ సూచించారు.

# 6న అంబేద్కర్ వర్ధంతి



దర్శి, మేజర్ న్యూస్: డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సభ ఈ నెల 6న జరుగుతుంది అని దళిత సంఘము నాయకులు తెలిపారు. అందులో భాగంగా ప్రచార కరపత్రాలను దర్శి తహసీల్దార్ కావేటి వెంకటేశ్వర్లు సోమవారం ఆవిష్కరణ చేశారు. తహసీల్దార్ కార్యాలయం లో రాష్ట్ర దళిత సేన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 6 వ తారీకున దర్శి ఎంపీడీఓ ఆఫీస్ ఆవరణంలో ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ చేతులు మీదగా ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గర్నెపూడి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ దర్శి నియోజకవర్గం లోని అన్నీ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, అధికారులు, దళిత సంఘాల నాయకులు, అభ్యుదయ వాదులు, దళితులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ ఆకుల రవిశంకర్, ఎస్. సి, ఎస్. టి, బి. సి మైనార్టీ ఐక్య వేదిక దర్శి నియోజకవర్గం నాయకులు రాచపూడి మోషే, ఉలస రవి, ప్రముఖ సంఘ సేవకులు జి. వి రత్నం, తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ నరసింహ రావు, బందీవెలిగండ్ల వీఆర్వో మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# తూఫాన్‌తో మిరప పంటలకు నష్టం



దర్శి, మేజర్‌న్యూస్: తీవ్ర తూఫాన్ మిచౌంగ్ తో గ్రామాలలో కల్లోలం సృష్టిస్తుంది. నియోజకవర్గం లో భారీ ఇదురు గాలు ల తో కూడిన వర్షం కురుస్తుంది. తూఫాన్ తీరం దాటే సమయం లో భారీ ఇదురు గాలు ల తో కూడిన వర్షం పడుతుంది. నియోజకవర్గం పరిధిలో ని పలు గ్రామాలలో మిరప పంటను రైతులు విస్తారం గా సాగు చేశారు. ప్రస్తుతం మిరప పూత, పిందె, కాయ దశ లో ఉంది. ఇదురు గాలు లు, వర్షం తో మిరప పంట కు విపరీతంగా నష్టం వాటిల్లింతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదురు గాలు లతో చలి ఎక్కువ గా ఉండటం తో ప్రజలు ఇళ్ళకే పరిమితం అయ్యారు.ఇదురు గాలు ల ప్రభావం తో పూత, పిందెలు, కాయ రాలు పోతుందని అంతే కాకుండ ఇదురు గాలు ల తో చెట్లు ఇరిగి పోవడం తో పాటు, నేల కొరిగి పోతాయని రైతులు అంటున్నారు. ఈ తూఫాన్ వాళ్ళ రైతులు కు భారీ నష్టం వాటిల్లే ప్రభావం ఉంటుందని రైతులు అంటున్నారు. కంది, బొబ్బర్లు,పత్తి తీవ్ర నష్టం వాటిల్లే ప్రభావం ఉంటుందని వ్యవసాయ అధికారులు అప్రమత్తం అయ్యి నష్ట నివారణకు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# డీప్ బోర్, వాటర్ ట్యాంక్ ప్రారంభం

పెద్ద దోర్నాల మేజర్ న్యూస్:మండలంలోని చిన్న దోర్నాల గ్రామములో జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సొసైటీ - మార్కాపురం వారి ఆద్వర్యంలో డీప్ బోర్ వేసి వాటర్ ట్యాంక్ నిర్మించడం జరిగింది. ఈ వాటర్ ట్యాంక్ ని ఆంధ్ర రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. మంత్రి సురేష్ మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం లోని పేద మరియు గిరిజనుల దాహార్తిని తీరుస్తున్న జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్ బిషప్ రెవ.డాక్టర్ గుర్రం.శేఖర్ ని అభినందించడం జరిగింది. ఇంకా జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సొసైటీ ద్వారా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు పేద ప్రజలకు, గిరిజనులకు చేయాలని మంత్రి సురేష్ తెలియజేయడం జరిగింది. చిన్న దోర్నాల గ్రామం లోని దాదాపు 200 కుటుంబాలు నీటికొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు యస్.సి పాళెం గ్రామ పెద్దలు మరియు తెలుగు బాప్టిస్ట్ చర్చ్ సంఘ పెద్దలు మార్కాపురం లోని జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఆఫీస్ వచ్చి వారి ఇబ్బందులను గురించి బిషప్ రెవ.డాక్టర్ గుర్రం.శేఖర్ గారికి తెలియజేయగా బిషప్ స్పందించి దాదాపు 2 లక్షల 50 వేల రూపాయలు వెచ్చించి డీప్ బోర్ వేసి వాటర్ ట్యాంక్ నిర్మించడం జరిగింది.ఈ సందర్భంగా బిషప్ రెవ.డాక్టర్ గుర్రం.శేఖర్ మాట్లాడుతూ ఇక్కడ ఉన్న ప్రజల నీటి అవసరత గుర్తించి బీదలకు సహాయం చేయుట చాలా ఆనందదాయకంగా భావించి, పేదలకు సహాయం చేస్తే భగవంతుడు మనకు సహాయం చేస్తాడని భావిస్తూ ఈ సహాయము చిన్న దోర్నాల



గ్రామానికి చేస్తున్నామని బిషప్ తెలియజేశారు. చిన్న దోర్నాల గ్రామ పెద్దలు మరియు తెలుగు బాప్టిస్ట్ చర్చ్ సంఘ పెద్దలు మంత్రి సురేష్, బిషప్ రెవ.డాక్టర్ గుర్రం.శేఖర్ ని సన్మానించడం జరిగింది.జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ట్రెజరర్ సునీతా రూత్ బెన్ని సమక్షంలో డీప్ బోర్ వేసి వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో వైసిపి మండల కో ఆర్డినేటర్ గంటా రమణారెడ్డి,మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పంచాయతీ సెక్రటరీ గిద్దలూరు సునీత, జె.ఎల్ యమ్ సొసైటీ కో ఆర్డినేటర్ యమ్ యస్ విజయ్ కుమార్, ఫీల్డ్ సూపర్వైజర్స్ సింగా ఏసన్న, బుట్టి దిలీప్ కుమార్ ఫీల్డ్ వర్కర్స్ జేమ్స్,సురేష్, డేవిడ్ రాజ్, సింగా యేసుదానం, ప్రేమన్న మరియు పాస్టర్ బొప్పూరి ప్రభుదాసు, గ్రామ పెద్దలు, తెలుగు బాప్టిస్ట్ సంఘ పెద్దలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ సీఎం రోశయ్య వర్ధంతి వేడుక



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మూడో వర్ధంతి ని సోమవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మెయిన్ రోడ్ లోని రోశయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రిగా,ముఖ్యమంత్రిగా, రాష్ట్ర గవర్నర్గ కొణిజేటి రోశయ్య చేసిన సేవలను స్మ రించుకున్నారు. కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా కొణిజేటి రోశయ్య తనయుడు కొణిజేటి శివ సుబ్బారావు హాజరయ్యారు, కార్యక్రమంలోమాజీ ఎంపీపీ బొలిశెట్టి ప్రభాకర రావు,నంబూరు గాంధీ,బాదం సుబ్బయ్య,కనకలక్ష్మి సుబ్బారావు, కొలిపాకులు శివ శంకర్, గోనుగుంట్ల మురళి,వైసిపి నాయకులు మేరేస్ బాబు,తాళ్లూరు శ్రీనివాసరావు, గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎమ్మార్వో

జరుగుమల్లి, మేజర్ న్యూస్ : లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మార్వో సిహెచ్ ఉష పేర్కొన్నారు సోమవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో మించింగ్ తుఫాను పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని మండల అధికాలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎంఆర్ఓ మాట్లాడుతూ వావిలేటిపాడు జరుగుమల్లి



చింతలపాలెం సాదువారిపాలెం గ్రామాలు పాలేరుకు సమీపంలో ఉండటం వల్ల నీరు ఉద్ధతి చెంది ప్రమాదాలకు జరిగే అవకాశాలు ఉన్నాయని ఎమ్మార్వో తెలిపారు కావున కమిటీలు ఇప్పటికే ఏర్పాటు చేశామని కమిటీ టీం ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెలియపరచాలన్నారు తుఫాన్ ప్రభావం ఎక్కువ ఉన్నచోట లోతట్టు ప్రాంత గ్రామాలపై ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ తుఫాన్ మరో రెండు రోజులు ఉండే అవకాశాలు ఉన్నట్టు ఎమ్మార్వో తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు నిర్లక్ష్యం ఇంచరాదని పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు కేటాయించిన అధికారులకు సెలవు కూడా పెట్టడానికి అవకాశం లేదని ఈ సందర్భంగా ఎమ్మార్వో తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమణయ్య మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

# శ్రీరామ్ వెంచర్‌లో నూతన గృహాలకు భూమి పూజ

## - పూజలో అంబరపు నారాయణరెడ్డి దంపతులు

పొదిలి, మేజర్‌న్యూస్: దర్శి రోడ్‌లోని తోళ్ళమడుగు సమీ పంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామ్ వెంచర్లో సోమవారం రెండు గృహాలకు అంబవరపు నారాయణరెడ్డి దంపతులు భూమి పూజ చేశారు. భూమి పూజ



కార్యక్ర్ మంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ కళ్ళం సుబ్బారెడ్డి, వెలిశెట్టి నారాయణ, తానికొండ వెంకట్రావు, సిమెంట్ కొట్టు నాగిరెడ్డి, ముల్లా జాకీర్, సిమెంట్ కొట్టు బ్రహ్మారెడ్డి, రావులపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

జరుగుమల్లి మేజర్ న్యూస్ సెంట్రల్ గవర్నమెంట్ నుంచి వచ్చిన స్కీన్ పథకాలు గ్రామాలు ఉన్న ప్రజలకు అవగాహన కల్పించాలని మండల పరిషత్ అధ్యక్షురాలు బెల్లం నిర్మల సత్యనారాయణ తెలిపారు సోమవారం మండల పరిధిలోని చింతలపాలెం దావ గూడూరు గ్రామాల్లో సచివాలయ పరిధిలో వికాసిత్ భారత సంకల్పయాత్ర కార్యక్రమం ఎంపీడీవో పి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షురాలు బెల్లం నిర్మల సత్యనారాయణ కొండేపి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ మెడసల బాలకోటయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు 18 రకాల సంక్షేమ స్కీములు అందించినట్టు ఈ సందర్భంగా గుర్తు చేశారు అయితే ఈ పథకాలు గ్రామాల్లో అర్హులైన వాళ్లకి ఎంతమందికి ఉపయోగపడ్డాయో ఎంతమందికి ఇంకా రాలేదు వారి నివేదికను తయారుచేసి అందించాలన్నారు అయితే ఈ స్కీం ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని మరోసారి గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సింగరాయకొండ మండల బిజెపి ఉపాధ్యక్షులు కుంచాల ప్రసాద్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి తన్నీరు శీను గ్రామ వైసిపి నాయకులు బెల్లం రమేష్ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

# విష రహిత కూరగాయలతో ఆరోగ్యానికి మేలు

దర్శి, మేజర్‌న్యూస్: రసాయన ఎరువులు, పురుగు మందులు లేని ప్రకృతి విష రహిత కూరగాయలు, ఆకు కూరలతో ఆరోగ్యానికి ఎంతో మేలు అని మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ నాయక్ అన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల కూరగా యలు ఆకుకూరల విక్రయ కేంద్రం సోమవారం దర్శి ఎంపీ డిఓ కార్యాలయం నందు వ్యవసాయ శాఖ వ్యవసాయ అధికారి బాల కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసా యంలో పండించిన కూరగాయలు ఆకుకూరల షాప్ ఏర్పాటు చేశారు. రసాయన ఎరు వులు, పురుగు మందులు లేని విషర హిత కూరగాయలు ఆకుకూరలతో కొట్టు ఏర్పాటు చేసి విక్రయించారు. ఈ షాపు ప్రతి సోమవారం మండల వ్యవసా య శాఖ ఆఫీస్ నందు ఏర్పాటు చేస్తామని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తెలిపారు. ఈ సమావేశంలో ఎటి బాలకృష్ణ నాయక్, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ మేరి డెటిల్లా, యూనిట్ ఇన్‌చార్జెస్ డి.మూర్తియ్య, జి.మురళీ కృష్ణ, సుబ్బారావు, బాలకోటయ్య, సుధీర్, మోహన్‌రావులు పాల్గొన్నారు.



# శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.2,23,136లు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 2,23,136 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి జి.రమణారెడ్డి తెలిపారు. వీటిలో పూజాటికెట్ల విక్రయంద్వారా 81,530



లడ్డుప్రసా దం అమ్మకంద్వారా 36,640 శాశ్వత అన్నదాన పథకానికి 28,834 దేవస్థానం మహాప్రాకారం నిర్మాణానికి 75,232 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం మహాప్రాకారం నిర్మాణానికి జాలాది సత్యనారాయణ, రాజేశ్వరి దంపతులు కుమారుడు నరసింహస్వామి 50,116 రూపాయలు దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆది నారాయణ సమక్షంలో అందజేసినట్లు ఇఓ రమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా దాతలను స్వామివారి పట్టువస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే స్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: కొండేపి శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి జన్మదిన సందర్భంగా సోమవారం మండల పరిధిలోని బింగినపల్లి గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పూడి



రోసిరెడ్డి, సీనియర్ నాయ కులు సన్నెబోయిన మాలకొండయ్య, అల్లాడి ఏడుకొం డలు, నూకసాని సుధాకర్ లు ఎమ్మెల్యేను నాయుడు పాలెంలోని ఆయన నివాసం వద్ద కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని, కొండేపి నియోజక వర్గంలో డోల బాల వీరాంజనేయ స్వామి మూడవసారి శాసనసభ్యుడిగా అత్యధిక మెజారిటీతో గెలుపొంది, మంత్రివర్గంలో కీలకమైన పదవిని అధిరోహిస్తారని వారు ఆకాంక్షించారు.

## మిచాంగ్ తుఫాన్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్ :మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి సూచించారు. మాగుంట కార్యాలయం నుండి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. మిచాంగ్ తుఫాన్ ప్రాభవం తీవ్రంగా వుండే అవకాసంటఉన్నందున, నెల్లూరు, ఒంగోలు మధ్య తీరం దాట వచ్చని వాతావరణ శాఖ తెలియపరచినందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా వుండి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మత్యకారులు కూడా సముద్రంలోకి వెళ్ళకుండా వుండాలని, జిల్లా కలెక్టరు, రెవిన్యూ డివిజినల్ ఆఫీసరు, మునిసిపల్ కమీషనరు, అధికారులు కూడ అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని మాగుంట కోరారు.

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్



ఉలవపాడు మేజర్ న్యూస్ మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మండలంలోని తుఫాన్ షెల్టర్‌లను నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, కందుకూరు సబ్ డివిజన్ సబ్ కలెక్టర్ యస్.యస్ శోభిక,తహశీల్దార్ ఆర్.బ్రహ్మయ్య సోమవారం పునరావాస కేంద్రాలను పరిశీలించారు. మండలంలోని చాకిచర్ల గ్రామపంచాయతీలోని తూర్పు గిరిజన సంఘం,కరేడు పంచాయతీలోని బాలకోటయ సంఘం పునరావాస కేంద్రాలను జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ పరిశీలించారు.పునరావాస కేంద్రాల్లో ఏర్పాటుచేసిన భోజనాలను ఆయన పరిశీలించా రు.తుఫాను తీరం దాటే సమయంలో తుఫాను ప్రభావం తీవ్రంగా ఉంటుందని అధికారులు అప్రమత్తంగా ఉండి పునరావాస కేంద్రాల్లో ఉంటున్న ప్రజల పట్ల జాగ్రత్తలు వహించాలని ఆయన తెలిపారు.మంగళవారం రాత్రి వరకు పునరావాస కేంద్రాల్లో నివాసం ఉంటున్న వారిని ఎక్కడికి వెళ్ళనివ్వకుండా చూడాలని అధికారులకు ఆయన ఆదేశించారు. మత్యకారులకు సముద్రంలో వేటకు వెళ్లకుండా చూడాలని అధికారులకు సూచించారు.

## అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన ఇండ్లచెరువు



దొనకొండ మేజర్‌న్యూస్: ఇండ్లచేరువు గ్రామం అయ్యప్ప నామ స్మరణతో మార్మోగింది ఆ గ్రామానికి చెందిన సుంకేసుల నవీన్ పడిపూజ భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు చుట్టూ ప్రక్కల గ్రామాల్లో మాల ధరించిన అయ్యప్పస్వాములు పాల్గొన్నారు. శివ గురుస్వామి స్వామి వారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించి రకరకాల పూలమాలలతో అందంగా అలంకరించారు వచ్చిన వారికి తీర్థప్రసాదాలు అందించారు

# దేశం, ఏపీలో నూతన కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు చర్యలేవి...?

**పార్లమెంట్‌లో ఒంగోలు ఎంపి మాగుంట ప్రశ్న**

సూర్యప్రతినిధి, ఒంగోలు: దేశంలో, ఆంధ్ర ప్రదేశ్‌లో నూతనంగా కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశంలోను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యేకంగా వెనుకబడిన ప్రాంతమైన ఒంగోలు పార్లమెంటు పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయు కేంద్రీయ విద్యాలయాలపై ప్రభుత్వ ప్రతిపాదనలు, వాటి ప్రదేశాలు, ఎప్పటిలోగా ప్రారంభిస్తారని ప్రస్తుత పార్లమెంటు సమావేశా లలో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర విధ్యాశాఖ సహాయక మంత్రి అన్నూర్ణ దేవి సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం



దేశం మొత్తంలో 1,252 కేంద్రీయ విధ్యాలయాలు పనిచేస్తుండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 35 పనిచేయుచు న్నాయని, కొత్తవి ఏర్పాటనేది నిరంతర ప్రక్రియ అన్నారు. ప్రధానంగా వీటి ఏర్పాటనేది కేంద్ర ప్రభుత్వ వుద్యోగులు, కేంద్ర ప్రభుత్వానికి చెందిన అన్ని రంగాలలో పనిచేయుచున్న వుద్యోగుల అవసరాలు తీర్చడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. నూతన కేంద్రీయ విధ్యాలయాల ఏర్పాటు ప్రతిపాదనలు, ఏర్పాటుకు అవసరమైన అన్ని సదుపాయాలు, స్థలాలు, తాత్కాలిక వసతి ముందుగానే కేంద్రం, రాష్ట్రాలు సంయుక్తంగా సేకరించి నిర్ణయిస్తాయని, సంబందిత శాఖ నుండి అనుమతులు రాగానే నూతన విద్యాలయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని కేంద్ర మంత్రి తెలియజేసినట్లు మాగుంట కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా అన్నారు.

# 'స్పందన' ఫిర్యాదులను ప్రత్యేక చొరవతో పరిష్కరించాలి

- జిల్లా ఎస్పీ మలిక గర్గ్ పోలీసు అధికారులకు ఆదేశం
- పోలీస్ 'స్పందన'కు 42 ఫిర్యాదులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్పందన ఫిర్యాదులను ప్రత్యేక చొరవతో పరిష్కరించాలని ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గర్గ్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన జిల్లా పోలీసు స్పందనకు 42 ఫిర్యాదులు అందాయి. జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల వ్రాతపూర్వక అర్జీలను జిల్లా ఎస్పీ స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని, ఆయా ఫిర్యాదులపై చట్టపరిధిలో దర్యాప్తు జరిపి త్వరితగతిన పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఎస్పీ మాట్లాడి అందిన ప్రతి ఫిర్యాదుని ప్రత్యేక చొరవతో చట్ట పరిధిలో తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే స్పందన పిర్యాదులపై వారు తీసుకున్న చర్యలపై కూడా నివేదిక పంపించాలని ఆదేశించారు. ఈ



స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(క్రైమ్) ఎస్‌వి శ్రీధర్ రావు, డిఎస్‌బి డిఎస్పీ బి. మరియాదాసు, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఐసీసీఆర్ సిఐ దుర్గా ప్రసాద్, ప్యానెల్ అడ్వొకేట్ బివి.శివరామకృష్ణ, స్పందన ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఉభయ దేవాలయాల్లో కార్తీక సోమవారం పూజలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: శాక్తేయయుగాల నాడు త్రిపురాంతకం లోని కుమారగిరిపై వెలసిన శ్రీపార్వతీ సమేత స్వామివార్లను. కదం భవనంలో వెలసిన శ్రీమత్ బాలా త్రిపుర సుందరిదేవి అమ్మవార్లను కార్తీక మాసంలోని సోమవారం నాడు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. కార్తీక సోమ వారం రోజున భక్తులు తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తమైన నాలుగున్నర గంటలకు చన్నీటితో స్నానం చేసి ప్రదక్షిణలు నిర్వహించి ఉపవా సాలతో పార్వతీ పరమేశ్వరులకు 365 వొత్తులను ఆవు నెయ్యితో మట్టి ప్రమిదల్లో దీపారాధన చేసి ఓం నమశ్శివాయ అంటూ 41 సారి పంచాక్షరి మంత్రాలు పటిస్తే కోరిలో కోరికలు తీరుతాయని శ్రీమద్ బాలా త్రిపుర సుందరి దేవి ఆలయంలో ఉత్తర దిశలో ఉన్న చిన్న మస్తా అమ్మవారికి కూడా 108 నిమ్మకాయలతో అమ్మవారికి మెడలో దండలు వేసి అమ్మవారి ఎదుట ఆమెకు ఇష్టమైన పదార్థాలను నైవేద్యములుగా పెట్టి అక్కడ కూడా దీపారాధన చేసి భక్తిశ్రద్ధలతో మహిళలు ప్రదక్షిణ చేస్తుంటారు.

అనంతరం శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి శ్రీ చక్ర పీఠం వద్ద ప్రత్యేక కుంకుమార్చన చేసి అమ్మవారిని దర్శించు





కుంటారు ఈ విధంగా చేస్తే కుటుం బంలోని అనేక రకమైన సమస్యలు తొలగిపోయి కుటుంబమంతా సంతోషంగా అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తవుతాయి అనే ప్రగాఢమైన నమ్మకంతో ఉమ్మడి రాష్ట్రాల నుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు వచ్చి ఇక్కడే నిద్ర చేసి పూజలు నిర్వహించి దర్శించుకుంటు న్నారు. ఆలయంలో ప్రధాన అర్చకులు విశ్వ నారాయణశర్మ ప్రసాదుశర్మలు వచ్చిన భక్తులకు ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు ఆలయ కార్య నిర్వహణ అధికారి చెన్నకేశవరెడ్డి దేవస్థానం సిబ్బంది వచ్చిన భక్తులకు సౌకర్యాలను ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించారు.

ఆలయ సుముదాయాల్లో భక్తులకు ఉచితంగా అన్నదానం చేసే సత్రాలు ఉంటూ వల్ల భక్తులకు కొంతమేర సౌకర్యం కలిగింది అందువల్ల ఎంతో దూరం నుంచి వచ్చిన భక్తులకు ఈ ఆలయానికి వచ్చి కోరిన కోర్కెలు తీర్చే స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకుని వెళ్తారు వెళ్తుంటారు వచ్చిన వారికి ఎలాంటి లేకుండా ఈ అన్న ప్రసాదాలు ఉచితంగా అందటం వల్ల అధిక సంఖ్య లో భక్తులు వచ్చి దర్శించుకుని వెళ్తుంటారు.



# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**ఇన్పుట్ సబ్సిడీ అందించాలి**

**నిబంధనలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి**

**టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు నక్క ఆనంద్‌బాబు**

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన మీచౌంగ్ తుఫాను కారణంగా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని,వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ మంత్రి,టీడీపీ పోలీట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమ వారం మండలంలోని జంపని, వేమూరు గ్రామాల్లో వరి పంట పొలాలను, రోడ్డు వెంట ఆరబెట్టిన ధాన్యం రాశులను పరిశీలించారు, వేమూరు నియోజకవర్గ పరిధిలో లక్ష ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారని అధిక భాగం పంటలు పొలాల్లోనే ఉండిపోయన్నారు.10 శాతం మంది రైతులు మాత్రమే వర్షాల బారి నుంచి బయట పడగలిగారని ఎక్కువ మంది రైతులు తుఫాన్ ప్రభావం వలన నష్టపోవాల్సి వచ్చిందన్నారు.ప్రభుత్వం వారిని ఆదుకునేందుకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,ఇన్పుట్ సబ్సిడీలు అందించి ఆదుకోవాలని ఆనందబాబు డిమాండ్ చేశారు. ఆయనతోపాటు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు,డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్,వట్టిప్రోలు యోబు,కన్నెధార తాతాజీ,షేక్ హనీఫ్, వేల్పుల రవివరప్రసాద్,కొడాలి వెంకట్రావు,యలవర్తి సురేంద్ర, కోగంటి రాజేష్, బండారు సూరిబాబు, దొప్పలపూడి సుధాకర్, కేసన శివకృష్ణ, లంకోజి మల్లేశ్వరరావు, తోట వెంకట సుబ్బారావు, పలువురు రైతులు తెలుగుదేశంపార్టీ నాయకులున్నారు.